News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :197 | ఖమ్మం | ఆదివారం, ఆగస్టు 23, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## న్యాయసేతు అనేది ఒక వారధి

- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- వేగవంతమైన ఆర్థిక పురోగతికి పటిష్ఠమైన న్యాయ వ్యవస్థలే వెన్నెముక
- ఢిల్లీలో జరిగిన 11వ బ్రిక్స్ ప్లస్ లీగల్ ఫోరంలో పాల్గొన్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- అక్కడ న్యాయనామిక్స్, న్యాయ సేతు అనే పదాలను పరిచయం చేసిన ప్రధాన న్యాయమూర్తి



## విమాన ప్రయాణికులకు బిగ్ రిలీఫ్

- ఇకపై 'ఈ-బోర్డింగ్ పాస్' ఉంటే చాలు!
- ఎయిర్‌పోర్టుల వద్ద బోర్డింగ్ పాస్‌పై కేంద్రం కీలక నిర్ణయం
- అంతర్జాతీయ విమాన ప్రయాణికులు ఇకపై ఫిజికల్ బోర్డింగ్ పాస్‌ను తీసుకురావాల్సిన అవసరం లేదని వెల్లడి





## వందేమాతరంపై దేశవ్యాప్తంగా కార్యక్రమాలు

- కాంగ్రెస్ నిర్ణయాన్ని ఖండిస్తూ బీజేపీ తీర్మానం
- జాతీయ గేయం చరిత్ర, వారసత్వంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తామని పార్టీ వెల్లడి
- వందేమాతరం రెండు చరణాలే పాడుతామంటూ కాంగ్రెస్ చేసిన ప్రకటనను ఖండిస్తూ మరో తీర్మానానికి పార్టీ ఆమోదం



## మెట్రో రెండో దశలో సరికొత్త హంగులు

- ఓచోట 'డబుల్ డెక్', మరోచోట భూగర్భ మార్గం
- మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశలో పలు ప్రత్యేకతలు, సవాళ్లు
- హకీంపేట విమానాశ్రయం సమీపంలో భూగర్భ మెట్రో మార్గం
- మదీనాగూడ, చందానగర్ మధ్య 1.2 కి.మీ పొడవైన డబుల్ డెక్

హైదరాబాద్

మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశ ప్రత్యేకతలు, సవాళ్లతో కూడుకున్నది. ఈ మార్గం సంక్లిష్టమైన రైల్వే క్రాసింగ్‌లు, ఫ్లైఓవర్లు, హైటెన్షన్ విద్యుత్ లైన్లు, విమానాశ్రయ ప్రాంగణాల గుండా వెళ్లాల్సి ఉంటుంది. జేబీఎస్? నుంచి శామీర్‌పేట కారిడార్‌లో హకీంపేట విమానాశ్రయం రన్‌వే కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ఉండేందుకు హెచ్‌ఎండీఏ ప్రణాళిక చేసిన హైవే టన్నెల్ వెంబడి 1.65 కి.మీ మేర భూగర్భ మెట్రో మార్గాన్ని ప్రతిపాదించారు. అదేవిధంగా నాగోల్ - మిగతా 3లో

## కేంబ్రిడ్జ్‌తో తెలంగాణ కొత్త బంధం

- విద్య, పరిశోధన, స్టార్టప్‌లపై భారీ ప్లాన్!
- సీఎం రేవంత్ కీలక చర్చలు!
- లండన్ కేంబ్రిడ్జ్ వర్సిటీని సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి బృందం
- విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్యంపై కేంబ్రిడ్జ్ ప్రతినిధులతో చర్చ
- హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు పెట్టాలని కోరిన సీఎం బృందం



హైదరాబాద్

లండన్‌లోని ప్రఖ్యాత కేంబ్రిడ్జ్ వర్సిటీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం సందర్శించింది. విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్యంపై కేంబ్రిడ్జ్ ప్రతినిధులతో సీఎం చర్చించారు. హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు పెట్టాలని కోరారు. యువపారిశ్రామికవేత్తలకు ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పష్టమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ఇరువర్గాలు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు రామకృష్ణారావు, ప్రత్యేక సీఎస్ జయేశ్ రంజన్‌లు హాజరయ్యారు. మరోవైపు సీఎం రేవంత్ పర్యటనకు కేంద్రం నో - మిగతా 3లో



## న్యాయమూర్తులు దేవుళ్లు కాదు

- ప్రతి తీర్పు సరైనదిగా ఉండకపోవచ్చు
- జస్టిస్ సంజయ్ కరోల్
- వీడ్కోలు ప్రసంగంలో జస్టిస్ సంజయ్ కరోల్ కీలక వ్యాఖ్యలు
- న్యాయమూర్తులు దేవుళ్లు కాదన్న జస్టిస్ సంజయ్
- చట్టాన్ని మాత్రమే కాదని, న్యాయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలన్న జస్టిస్ కరోల్

## 'ఇది ఎలాంటి 'ఆత్మనిర్భర్ భారత్'

- పండగ ముందు ప్రజలపై భారం'
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే ఫైర్
- చక్కెర ధరలను పెంపుపై ప్రభుత్వంపై మండిపడ్డ కాంగ్రెస్
- పండుగల సీజన్‌కు ముందే సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని ఆరోపణ




## కాంగ్రెస్‌లో పాత రోజులు

- కాంగ్రెస్‌లో పతాక స్థాయికి చేరిన కుమ్ములాటలు
- "అంతర్గత ప్రజాస్వామ్యం" అనే ముసుగులో నేతలు హద్దులు దాటి బహిరంగ విమర్శలకు దిగడం ఇప్పుడు గాంధీభవన్‌ను కుదిపేస్తోంది
- సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ సిద్ధాంతాలు ఒంటబట్టలేదు
- కాంగ్రెస్‌లో ఎప్పటినుంచో రగులుతున్న 'వలస నేతలు వర్సెస్ ఒరిజినల్ కాంగ్రెస్' వివాదానికి ఇది పరాకాష్ఠ
- ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులకు ప్రాధాన్యం దక్కుతోందని, ఉద్యమ కాలం నుంచి పార్టీని మోసిన పాత తరం నేతలు, ముఖ్యంగా బీసీ నాయకత్వం క్రమంగా పక్కకు నెట్టివేయబడుతోందనే అసహనం
- సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ సిద్ధాంతాలు ఒంటబట్టలేదని, పార్టీ క్రమంగా 'టీడీపీ కాంగ్రెస్'గా మారుతోందంటూ వ్యాఖ్యలు

హైదరాబాద్

కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ అని చెప్పుకుంటూ ఉంటారు. అసంతృప్తి ప్రకటనలు చేసే వారికి ఈ పేరు పెట్టుకున్నారు. ఇప్పుడీ కాంగ్రెస్ మార్క్ అంతర్గత ప్రజాస్వామ్యం హద్దులు దాటి పోతోంది. రాజగోపాల్ రెడ్డి నిరంతరం వివాదాస్పద ప్రకటనలు చేస్తున్నారు. అనిరుధ్ రెడ్డితో పాటు ఇటీవల చిన్నారెడ్డి కూడా అదే చేశారు. తాజాగా సుస్మితా పటేల్ సంచలనం సృష్టించారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని చేసిన ఘాటు వ్యాఖ్యలు పార్టీ వర్గాల్లో తీవ్ర రాజకీయ కలకలాన్ని రేపాయి. సీఎం రేవంత్‌కు పార్టీ సిద్ధాంతాలు ఇంకా వంటబట్టలేదని, కాంగ్రెస్ క్రమంగా టీడీపీ కాంగ్రెస్ గా మారుతోందని ఆరోపిస్తూ ఆమె నేరుగా తీవ్రస్థాయిలో విమర్శలు చేయడం కాంగ్రెస్ కేడర్‌ను షాక్‌కు గురిచేసింది. వరంగల్ జిల్లా గీసుకొండలో జరిగిన ఒక కార్యక్రమంలో కొండా సుస్మిత మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో పరకాల అసెంబ్లీ టికెట్ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం ప్రకటించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. - మిగతా 3లో



## గచ్చిబౌలిలో ఘోర ప్రమాదం



- ఏడంతస్తుల భవనం కూలి ఇద్దరు మృతి
- అలాంటి నిర్మాణాలన్నీ కూల్చేస్తామన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్
- గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో కూలిన భవనం
- ఏడంతస్తుల భవనం కూలి పక్కనున్న అపార్ట్‌మెంట్‌పై పడిన శిథిలాలు
- శిథిలాల కింద నుంచి రెండు మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ సిబ్బంది
- పరిశీలించిన హైడ్రా కమిషనర్

# గచ్చిబౌలిలో ఘోర ప్రమాదం



హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఏడంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఆ భవనంలో ప్లంబింగ్ పనులు చేస్తున్న ఇద్దరు శిథిలాల కింద చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద సమాచారం అందుకున్న ఫైర్, డీఆర్ఎఫ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.
శిథిలాల కింద నుంచి రెండు మృతదేహాలను వెలికి తీశారు. నాలా పక్కనే 50 గజాల స్థలంలో నిర్మాణం చేపట్టిన ఈ బిల్డింగ్ ఒక్కసారిగా కుప్పకూలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో మృతులను ఉమేశ్? కారె, మోపత్?గా పోలీసులు గుర్తించారు. మధ్యప్రదేశ్?కు చెందిన వీరు టైల్స్? పనులు చేస్తూ కొండాపూర్?లో నివాసం ఉంటున్నట్లుగా గుర్తించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతోపాటు సీఎంసీ, హైడ్రా కమిషనర్లు సృజన, రంగనాథ్ ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు ఆరా తీశారు. కూలిపోయిన భవన యజమానిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

**కొద్ది రోజుల్లో ఈ భవనాలన్నీ కూల్చేస్తాం**

ఘటనాస్థలాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 50 గజాల్లో ఏడంతస్తులు కట్టారని, దానిపైన పెంట్?హౌస్? కూడా వేస్తున్నారన్నారు. భవనం కూలి ఇద్దరు చనిపోయారని వివరించారు. అంజయ్యనగర్‌లో ఇలాంటి భవనాలు చాలా ఉన్నాయన్నారు. ఇక్కడి భవనాల్లో చాలావాటికి సెట్‌బ్యాక్‌లు లేవని రంగనాథ్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవనాలను కూల్చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇక్కడి భవనాలు హాస్టల్స్ కోసం వాడుతున్నారన్నారు. బిల్డర్ సాజిద్ కట్టే భవనాలన్నీ ఇలాగే ఉన్నాయని స్థానికులు చెప్తున్నారన్నారు. కొద్ది రోజుల్లో ఈ భవనాలన్నీ కూల్చేస్తామని తెలిపారు. ఈ భవనాలన్నీ ఖాళీ చేయాలని యజమానులకు సూచిస్తున్నామని చెప్పారు. నాలాను ఆక్రమించి భవనాలను ఇష్టానుసారంగా కట్టారని రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంజయ్యనగర్‌లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.

**అక్రమ నిర్మాణాలన్నీ కూల్చేస్తామన్న హైడ్రా కమిషనర్? (జూం దీప్తుతీఫ్)**

ఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఎంసీ కమిషనర్ సృజన : భవనం కూలి ఆ శిథిలాలు పక్కనే ఉన్న మరో అపార్ట్?మెంట్?పై పడటంతో ఇద్దరు వృద్ధులు గాయపడ్డారు. అపార్ట్?మెంట్ గోడలు సైతం ధ్వంసమయ్యాయి. పక్కనే ఉన్న ఓ హాస్టల్? విద్యార్థులు భయంతో కేకలు వేస్తూ బయటకు పరుగులు తీశారు. మరోవైపు ఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, సీఎంసీ కమిషనర్ సృజన పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంకా శిథిలాల కింద ఎవరైనా చిక్కుకొని ఉన్నారేమోనన్న అనుమానంతో ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ఒకవేళ సాయంత్రం సమయంలో ఈ ప్రమాదం జరిగి ఉంటే ప్రాణనష్టం అధికంగా ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎన్డీఆర్?ఎఫ్, ఫైర్?, పోలీసులు భవన శిథిలాలను తొలగిస్తున్నారు.
ప్రమాద ఘటనపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా దిగ్భ్రాంతి : గచ్చిబౌలిలో భవనం కూలి ఇద్దరు మృతిచెందిన ఘటనపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యచికిత్స అందించాలని సూచించారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**సీజ్ చేశాం, చర్యలు తీసుకొనే లోపే**

4 నెలల ముందే భవన యజమానికి నోటీసులిచ్చామని సీఎంసీ కమిషనర్ సృజన వెల్లడించారు. భవనాన్ని సీజ్ కూడా చేశామన్నారు. భవన యజమాని ఈ మధ్యే పనులు మొదలుపెట్టినట్లు గుర్తించామని, చర్యలు తీసుకునే క్రమంలో భవనం కూలిపోయిందని కమిషనర్ సృజన వెల్లడించారు.
"మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో పెద్ద శబ్దం వినిపించింది. ఏమైందని భయటకు వచ్చి చూస్తే భవనం కూలినట్లుగా తెలిసింది. బిల్డింగ్?లోని నాలుగో ఫ్లోర్?లో ఉన్న ఓ వ్యక్తిపై భవన శిథిలాలు పడి గాయాలయ్యాయి. దీంతో ఆయనను ఆస్పత్రిలో చేర్పించాం. ఈ ప్రమాదం సాయంత్రం సమయంలో జరిగి ఉంటే పెద్ద ఎత్తున నష్టం జరిగి ఉండేది. కూలిన బిల్డింగ్ శ్లాబ్? ప్రమాదకర పరిస్థితిలో వేలాడుతోంది. ఆ శిథిలాలను వేగంగా తొలగించేలా అధికారులు చర్యలు చేపట్టాలి" – స్థానికుడు

**బిల్డర్ కోసం గాలింపు!**

అనుమతి లేకుండా బిల్డింగ్? నిర్మించారని, నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సరైన ప్రమాణాలు లేకుండా తక్కువ వ్యవధిలోనే నిర్మించడం వల్లనే పేకమేడలా కూలిపోయిందని స్థానికులు పేర్కొంటున్నారు. మరోవైపు, ఈ భవనం నిర్మాణం చేస్తున్న బిల్డర్ సాజిద్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడని తెలిసింది. పోలీసులు అతడికోసం గాలిస్తున్నట్లు సమచారం.

# కాంగ్రెస్‌లో పాత రోజులు

-మొదటిపేజీ తరువాయి

మాకు టికెట్ నిరాకరించడానికి అసలు రేవంత్ రెడ్డి ఎవరు? టికెట్ల కేటాయింపు అధిష్టానం పరిధిలోని అంశం అని వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో పరకాల నుంచి తాను స్వతంత్రంగానైనా పోటీ చేసి గెలిచి తీరుతానని సవాల్ విసిరారు. ఆనాడు రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు కావాలని మొదట కోరింది కొండా దంపతులేనని గుర్తుచేస్తూ, కొడంగల్‌లో ఓడిపోయిన విషయాన్ని సీఎం మరిచి పోవద్దంటూ అత్యంత ఘాటైన స్వరంతో విమర్శలు గుప్పించారు. ఈ పరిణామాలు కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి ఏ స్థాయికి చేరిందో స్పష్టంచేస్తున్నాయి. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, చిన్నారెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి వంటి కీలక నేతలు ఇదివరకే వేర్వేరు సందర్భాల్లో తమ అసంతృప్తిని వెళ్లగక్కగా, ఇప్పుడు కొండా సురేఖ కుటుంబం నేరుగా సీఎంపైనే విమర్శల బాణాలు విసరడం శాసనసభా పక్షంలో సంచలనంగా మారింది. పార్టీలోని పాత కాంగ్రెస్ నేతలు, బీసీ నాయకులను పక్కనబెట్టి, వలస నేతలకే ప్రాధాన్యత ఇస్తున్నారనే భావన ఈ వరుస తిరుగుబాట్లకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. మరోవైపు పీసీసీ క్రమశిక్షణా కమిటీ , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిస్సహాయంగా మారిపోయారు. బహిరంగంగా పార్టీ సిద్ధాంతాలను, ముఖ్యమంత్రి నిర్ణయాలను ప్రశ్నిస్తున్న నేతలపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేకపోవడం పార్టీలో క్రమశిక్షణా రాహిత్యాన్ని ప్రతిబింబిస్తోంది. రాబోయే రోజుల్లో క్రమశిక్షణ తప్పితే చర్యలు ఉంటాయని ఎంపీ మల్లు రవి వంటి నేతలు ప్రకటనలు ఇస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అసమ్మతి నేతలను అదుపు చేయడంలో గాంధీ భవన్ నాయకత్వం పూర్తిగా వెనుకబడి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనాపరమైన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెడుతున్నప్పటికీ, సొంత కేబినెట్ సహచరుల కుటుంబాల నుంచే వస్తున్న ఈ రకమైన తీవ్రమైన విమర్శలు ప్రభుత్వ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నాయి. అంతర్గత ప్రజాస్వామ్యం పేరిట సాగుతున్న ఈ ఘర్షణ వాతావరణం, ప్రతిపక్షాలైన బిఆర్ఎస్, బిజెపిలకు రాజకీయ ఆయుధంగా మారుతోంది. అధిష్టానం తక్షణమే జోక్యం చేసుకుని పార్టీలోని అంతర్గత పోరుకు చెక్ పెట్టకపోతే, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ స్థిరత్వానికి మరియు క్రెడిబిలిటీకి పెద్ద సవాలుగా మారే ప్రమాదం ఉంది.

**రేవంత్ ఫెయిలవ్వుతున్నారా**

తెలంగాణలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇప్పుడు పరిపాలన కంటే పార్టీలోని అంతర్గత కుమ్ములాటలే పెను సవాలుగా మారుతున్నాయి. అధికారం చేపట్టిన తొలినాళ్లలో దూకుడు ప్రదర్శించిన నాయకత్వం.. సొంత పార్టీలోని సీనియర్లు, వలస నేతల అసంతృప్తిని దారికి తేవడంలో మాత్రం తడబడుతోందనే వాదన రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. అధిష్టానాన్ని నేరుగా టార్గెట్ చేయకుండా, కేవలం సీఎం రేవంత్‌ను మాత్రమే కేంద్రబిందువుగా చేసుకుని నేతలు సాగిస్తున్న స్వరం రోజురోజుకూ శృతిమించుతోంది. ఎన్నికల సమయంలో తన అనుకూల వర్గానికి టికెట్లు ఇప్పించుకుని, వారిని గెలిపించుకున్నారనే ఆరోపణలు మొదటి నుంచీ రేవంత్‌పై ఉన్నాయి. ఆ సమయంలో అధికారమే లక్ష్యంగా అంతా సర్దుకుపోయినా, ప్రభుత్వం ఏర్పడ్డాక సీనియర్లను విస్మరిస్తున్నారనే భావన పాత కాంగ్రెస్ నేతల్లో అసహనాన్ని పెంచింది. కేబినెట్ విస్తరణలో చోటు దక్కకపోవడం, నామినేటెడ్ పదవుల జాప్యం, పార్టీలో ప్రాధాన్యం తగ్గడం వంటి అంశాలు అంతర్గత అసంతృప్తిని రాజేస్తున్నాయి. కేబినెట్ పదవి ఆశించి భంగపడ్డ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మొదటి ఏడాది నుంచే సీఎంను లక్ష్యంగా చేసుకుని గళమెత్తుతున్నారు. సీఎం మార్పు ప్రస్తావన తెస్తూ, ప్రత్యామ్నాయ పార్టీల వైపు చూస్తున్నామనే సంకేతాలు ఇవ్వడం ప్రభుత్వ స్థిరత్వంపై చర్చకు దారితీస్తోంది. బీఆర్ఎస్ నుంచి వచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి వంటి సీనియర్లు నిధుల కొరత, నిర్లక్ష్యంపై బహిరంగంగానే పెదవి విరుస్తున్నారు. దానం నాగేందర్ లాంటి నేతలు గత పాలనను ప్రస్తావిస్తూ ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. సీనియర్ నేత చిన్నారెడ్డి టికెట్ల కేటాయింపు వ్యవహారాలపై విమర్శలు గుప్పించగా, పార్టీ వీడిన జీవన్ రెడ్డి తరచూ సీఎం శైలిపై విమర్శనాస్త్రాలు సంధిస్తూనే ఉన్నారు. విజయశాంతి ప్రభుత్వ విధానాలపై పెదవి విప్పగా, తాజాగా మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత ఏకంగా పరకాల టికెట్ కేటాయింపు, కుటుంబానికి ఎమ్మెల్సీ నిరాకరణ వంటి అంశాలపై సీఎం కుటుంబ సభ్యులను సైతం టార్గెట్ చేస్తూ స్వతంత్ర పోరుకు సిద్ధమవడం ప్రకంపనలు సృష్టిస్తోంది. అసమ్మతి స్వరాలు పెల్లుబుకుతున్నప్పుడు వాటిని బుజ్జగించడం లేదా సమన్వయ కమిటీల ద్వారా పరిష్కరించడంలో అధిష్టానం, సీఎం స్థాయి సంప్రదింపులు కొరవడుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఒకవైపు ప్రతిపక్షమైన బీఆర్ఎస్, బీజేపీలను రాజకీయంగా ఎదుర్కొంటున్న రేవంత్‌కు.. సొంత పార్టీ నేతల అసంతృప్తి వ్యాఖ్యలే ప్రతిపక్షాలకు ప్రధాన ఆయుధాలుగా మారుతున్నాయి. కేటీఆర్, హరీశ్ రావు వంటి విపక్ష నాయకులు కాంగ్రెస్ అసమ్మతి నేతల వ్యాఖ్యలనే కోట్ చేస్తూ ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్నారు. ముఖ్యమంత్రిగా పరిపాలనపై పట్టు సాధిస్తున్నప్పటికీ, సొంత గూటిలోని అసమ్మతిని ఒకే తాటిపైకి తీసుకురావడంలో రేవంత్ రెడ్డి రాజకీయ వ్యూహం ఆశించిన స్థాయిలో ప్రభావం చూపడం లేదన్నది స్పష్టమవుతోంది. తక్షణమే సమన్వయ యంత్రాంగాన్ని బలోపేతం చేసి, అంతర్గత కుమ్ములాటలకు తెరదించకపోతే.. ఈ అంతర్గత అసంతృప్తే ప్రభుత్వ ఉనికికి రాజకీయంగా గొడ్డలిపెట్టుగా మారే ప్రమాదం ఉంది.

# రాయదుర్గంలోని భూములు రికార్డు ధర

**హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలోని భూములు రికార్డు ధర పలికాయి. తాజాగా నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో ఎకరా భూమి రూ.264 కోట్ల భారీ ధర పలికింది. ఓటౌ రియాలిటీ సంస్థ అంత ధర పలికి భూములు దక్కించుకుంది. అధిక ధర పలికి మొత్తం 5.25 ఎకరాలను అదే సంస్థ వేలంలో సొంతం చేసుకుంది. దాదాపు 3 నెలల కిందట జరిగిన వేలంలో ఇదే సర్వే నెంబర్‌లో ఎకరా భూమి ఏకంగా రూ.237 కోట్లు పలికిన విషయం తెలిసిందే. తాజాగా ఈ రికార్డు బద్ధలుకొట్టి హైదరాబాద్ రియల్ ఎస్టేట్ కొత్త పుంతలు తొక్కుతోంది. భూముల వేలానికి సుప్రీంకోర్టు లైన్ క్లియర్ చేయడంతో సర్వే నంబర్ 83/1లోని 5.25 ఎకరాలను ఆన్‌లైన్లో వేలం వేశారు. రంగారెడ్డి జిల్లాలోని రాయదుర్గం పాన్‌మక్తాలో 11 ఎకరాల టీజీఐఐసీ భూముల వేలం ప్రక్రియను నిలిపివేసుందుకు దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు శుక్రవారం నాడు నిరాకరించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం ఇందులో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. గతంలో స్టే ఇచ్చిన కంచ గచ్చిబౌలి భూములకు, వేలం వేసే ప్రాంతానికి 5 కి.మీ దూరం ఉందని, రెండింటికీ సంబంధం లేదని తెలంగాణ ప్రభుత్వం తరఫున అభిషేక్ మను సింఘ్వీ స్పష్టం చేయడంతో జువ్వాడి ప్రణయ్ సింహారావు దాఖలు చేసిన పిటిషన్‌ను సీజేఐ ధర్మాసనం తిరస్కరించింది. ఇంకా ఈ విషయంపై ఏమైనా వివాదాలుంటే తెలంగాణ హైకోర్టులోనే తేల్చుకోవా లని పిటిషనర్లకు సుప్రీంకోర్టు సూచించింది. ఇప్పటికే ఈ వేలంపై మధ్యంతర స్టే ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జీలు కూడా ఇదివరకే నిరాకరించారు. ల్యాండ్ రిఫార్మ్స్ ట్రిబ్యునల్



(ఎల్ఆర్‌టీ)ను ఆశ్రయించినట్లు లేదా విచారణ పెండింగ్‌లో ఉన్నట్లు ఆధారాలు లేవని జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ పేర్కొనగా, ఎస్. రవీంద్రనాథ్ దాఖలు చేసిన మరొక పిటిషన్‌పై జస్టిస్ నగేష్ భీమపాక ప్రభుత్వం, హెచ్ఎండీఏలను కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను సెప్టెంబరు 19కి వాయిదా వేయడం తెలిసిందే. దీంతో ఎకరాకు రూ.175 కోట్ల కనీస ధరతో టీజీఐఐసీ చేపట్టిన ఆన్‌లైన్ వేలానికి మార్గం సుగమమైంది. అయితే టీజీఐఐసీ ఆన్‌లైన్లో భూమల వేలం నిర్వహించగా రికార్డు స్థాయిలో ఎకరా 264 కోట్లు పలికింది. దాదాపు మూడు నెలల కిందట నిర్వహించిన వేలంలో ఇక్కడి భూమి ఎకరా రూ. 237 కోట్లు పలికిన విషయం తెలిసిందే.

## కేంబ్రిడ్జ్‌తో తెలంగాణ కొత్త బంధం

-మొదటిపేజీ తరువాయి

చెప్పడాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా తప్పుపట్టారు.

**ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు లివర్ పూల్ ఆసక్తి**

లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు లండన్‌లోని లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ విభాగం ఆసక్తి చూపింది. భాగస్వామ్య ఒప్పందం చేసుకునేందుకు లివర్‌పూల్ ప్రతినిధి బృందం అక్టోబర్‌లో హైదరాబాద్ రానుంది. లండన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇవాళ లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ విభాగానికి చెందిన సుసాన్ ఫిన్నెగాన్, నూలా గల్లాఘర్, లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్లబ్‌కు చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు.

**తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రండి**

లండన్‌లోని ప్రఖ్యాత ఇంపీరియల్ కాలేజీని సీఎం సలహాదారు రామకృష్ణారావు సందర్శించారు. ఇంపీరియల్ కాలేజీ చీఫ్ ఆఫ్ స్టాఫ్, అమాండా వోల్తుయిజెన్, దక్షిణాసియా సీనియర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ మేనేజర్ రొసాన్నా గిల్లెస్పీతో రామకృష్ణారావు సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో షార్ట్ టర్మ్ కోర్సులు, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు నిర్వహించే అవకాశాలను పరిశీలిస్తామని అమాండా తెలిపారు. పరిశోధన రంగంలో భాగస్వామ్యం విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలపై కూడా తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి చూపారు. డిసెంబరులో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్?కు రావాలని ఇంపీరియల్ కాలేజీ ప్రతినిధులను రామకృష్ణారావు ఆహ్వానించారు.

**కేంద్రం ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటోంది**

సీఎం రేవంత్ రెడ్డి లండన్ పర్యటన రేపటితో పూర్తవ్వనుంది. ఆయన అమెరికా పర్యటనకు కేంద్రం నో చెప్పడంతో లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా తప్పుపట్టారు. పెట్టుబడుల కోసం వెళ్లే పర్యాటనలను అడ్డుకోవడం ముమ్మాటికీ అన్యాయమేనని ఆయన అభిప్రాయపడ్డారు. బీజేపీ పెద్దలు తమకు కావాల్సిన వారికి అనుమతి ఇస్తారని, తెలంగాణ సీఎంకు మాత్రం విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వలేదని ఆరోపించారు.
అమెరికాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, పెట్టుబడులు వస్తే తెలంగాణతో పాటు దేశానికి కూడా లాభమేనన్నారు. కేంద్రం ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి పర్యటనలను అడ్డుకుంటోందని ఖర్గే ఆరోపించారు. ముఖ్యమంత్రులు వెళ్లి పెట్టుబడులు తెస్తారనే భయం వారిలో ఉందన్నారు. అన్నీ తమ ద్వారా జరగాలనేది కేంద్రం సంకుచిత ఆలోచన అని ఖర్గే విమర్శించారు.

## మెట్రో రెండో దశలో సరికొత్త హంగులు

-మొదటిపేజీ తరువాయి

టూ శంషాబాద్ మార్గంలో విమానాశ్రయం సమీపంలో 1.6 కి.మీ భూగర్భ మెట్రో విభాగాన్ని ప్రతిపాదించారు. మదీనాగూడ, చందానగర్ మధ్య 1.2 కి.మీ పొడవైన డబుల్ డెక్?లో ఫ్లైఓవర్, రెండో ఎలివేటెడ్ మెట్రో వెళ్లేలా డిజైన్ చేశారు. శంషాబాద్ విమానాశ్రయానికి సంబంధించి కార్గో విమానాశ్రయ స్టేషన్లతో పాటు విమానాశ్రయ ప్రాంగణంలోనే మెట్రో డిపో ఏర్పాటు ప్రతిపాదనలు ఉన్నాయి. దీనికి ఆమోదం తెలపాలని మెట్రో అధికారులు పౌర విమానయాన శాఖను కోరారు. బేగంపేట విమానాశ్రయ రన్‌వే చుట్టూ ఉన్న 'ఫన్నెల్ జోన్?'లో ఎత్తుకు సంబంధించిన పరిమితులు ఉన్నాయి. అందువల్ల శామీర్?పేట, మేడ్చల్ మెట్రో కారిడార్లను తక్కువ ఎత్తులో నిర్మించేలా ప్రణాళిక చేశారు. ఈ మార్గాలకు అనుమతి కావాలని కోరారు.

**రైల్వే క్రాసింగ్‌లు**

మెట్రో మార్గం ఫలక్‌నుమా, ఆరాంఘర్, శంషాబాద్, గుండ్లపోచంపల్లి, లోతుకుంట, అల్వాల్ వద్ద రైల్వే ట్రాక్‌లను దాటాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి దక్షిణ మధ్య రైల్వే నుంచి ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం లభించింది. అయితే సుచిత్ర ప్రాంతానికి సంబంధించిన అనుమతి ఇంకా పెండింగ్‌లో ఉంది.

**జాతీయ రహదారి మార్గాలు**

చీ‌ఎ-65 (మదీనాగూడ నుంచి పటాన్‌చెరు వరకు, చింతలకుంట నుంచి హయత్ నగర్ వరకు) చీ‌ఎ-44 (ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు, బోయిన్‌పల్లి నుంచి మేడ్చల్ వరకు) వెంబడి మెట్రో పిల్లర్ల నిర్మాణానికి సంబంధిత అధికారులు 'రైట్ ఆఫ్ వే' అనుమతులను మంజూరు చేయాల్సి ఉంది.
కేంద్రం వాటా : రూ.6,666 కోట్లు (17%)
రాష్ట్రం వాటా : రూ.11,933 కోట్లు (31%)
రుణాలు : రూ.19,996 కోట్లు (52%)

**వివిధ కార్పొరేషన్ల పరిధిలో విస్తరణ :** ప్రతిపాదిత రెండో దశ మార్గం జీహెచ్?ఎంసీ పరిధిలో 36.5 కి.మీ, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 24.9 కి.మీ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 41.3 కి.మీ మేర విస్తరించి ఉంది. ఇంకా 'రైట్ ఆఫ్ వే' అనుమతులను వేగవంతం చేయాలని మెట్రో రైలు అధికారులు హెచ్?ఎండీఏ కంటోన్మెంట్ బోర్డును కోరారు.
ప్రతిపాదన వివరాలు : కారిడార్లు: 7 దూరం: 122.9 కి.మీ స్టేషన్లు: 86 ప్రాజెక్ట్ వ్యయం: రూ.38,595 కోట్లు ప్రయాణికులు: 12.42 లక్షలు

## కొండాకు పదవీ గండం...



**వరంగల్ :** కొండా సురేఖ మంత్రి పదవి తొలగింపుపై రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతోంది. కొండా సురేఖ కుటుంబానికి వ్యతిరేకంగా అందరూ ఒక్కటయ్యారు. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కొండా సురేఖ కుటుంబ వ్యవహార శైలిపై పార్టీ హైకమాండ్ కూడా సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది. అయితే కొండా సురేఖ మీద చర్యలు తీసుకుంటే కట్టుబాటు తప్పిన మిగిలిన ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డిపై కూడా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. లేకుంటే బీసీ కార్డుతో కొండా సురేఖ పార్టీని ఇరకాటంలోకి పెట్టే అవకాశముంది. అందుకే కొండా సురేఖ వ్యవహారాన్ని పరిశీలిస్తున్న నాయకత్వం ఏదో ఒక చర్య మాత్రం తీసుకోవాలని చూస్తుంది.. మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత పరకాల సభలో సీఎం రేవంత్ రెడ్డిపై చేసిన విమర్శలు వివాదానికి దారితీశాయి. ఈ వ్యాఖ్యలపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా సంఘం సురేఖకు వివరణ కోరుతూ నోటీసులు జారీ చేసింది. కొండా సురేఖను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు బహిరంగంగానే డిమాండ్ చేస్తున్నారు ఆ వ్యాఖ్యలు తన కుమార్తె వ్యక్తిగతమని, తనకూ వాటికి సంబంధం లేదని కొండా సురేఖ స్పష్టం చేస్తూ క్రమశిక్షణా సంఘానికి లేఖ రాశారు. మంత్రి పదవి నుంచి తొలగిస్తారా లేదా అనే అంశంపై పార్టీ హైకమాండ్ మరియు సీఎం రేవంత్ రెడ్డి తీసుకునే నిర్ణయంపై స్పష్టత రావాల్సి ఉంది. దళిత ఎమ్మెల్యేను అవమానపర్చిన సమయంలోనూ, ఇతర సామాజికవర్గం నేతలను కించపర్చినప్పుడు ఒక్కటవ్వని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొండా సురేఖ విషయంలో ఒక్కటవ్వడంపై కొంత వ్యతిరేకత వ్యక్తమయ్యే అవకాశముంది కానీ కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలంటే అందుకు కొంత పార్టీ సాహసం చేయాల్సి ఉంటుంది. మిగిలిన క్రమశిక్షణ తప్పిన రెడ్డి సామాజికవర్గం ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డితో పాటు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై చర్యలు తీసుకోకుండా కొండా సురేఖపై చర్యలు తీసుకుంటే అవి తప్పుడు సంకేతాలు వెళతాయి. తెలంగాణలో బలమైన బీసీ సామాజికవర్గంలో వ్యతిరేకత వస్తే అది రాజకీయంగా ఇబ్బందిగా మారుతుంది. అందుకే కొండా సురేఖ పై చర్యలు అంత సులువు కాదు. కాకుంటే ఇకపై ఎలాంటి దూకుడు గా వ్యవహరించకుండా కొంత కళ్లెం వేయవచ్చన్న అభిప్రాయం ఎక్కువ మందిలో ఉంది. కొండా సురేఖకు వ్యతిరేకంగా పదహారు మంది ఎమ్మెల్యేలు సీఎల్పీలో సమావేశమయ్యారు. కొందరు లోపాయికారీగా కొండాసురేఖకు మద్దతు తెలుపుతున్నట్లు తెలుస్తోంది. మరి కొండా వ్యవహారం ఏ మలుపు తిరుగుతుందన్నది చూడాలి.

# కాపాడాల్సిన సర్పంచే ఇబ్బందులు పెడితే కాపాడేది ఎవరు..?

గ్రామ ప్రథమ పౌరుడే సర్పంచ్ ఇబ్బందులు పెడితే మేము ఎవరికి చెప్పుకోవాలి



**పాలకుర్తి,సి కే న్యూస్ :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తెచ్చుకున్న ఇసుక సీజ్ చేయించారని గ్రామస్తుల ఆవేదన

తొర్రూరు మండలం కర్కార గ్రామంలో గ్రామ సర్పంచ్ తీరుపై కొందరు గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగేళ్లుగా ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లను నిర్మించుకునేందుకు ఇసుకను దశలవారీగా తెచ్చుకుని ఇళ్ల ముందు నిల్వ చేసుకుంటున్నామని, అయితే ఆ ఇసుకను గ్రామ సర్పంచ్ అధికారులకు సమాచారం అందించి సీజ్ చేయించారని వారు ఆరోపిస్తున్నారు.

గ్రామంలో సుమారు 18 మంది ట్రాక్టర్ యజమానుల వద్ద ఒక్కో ట్రాక్టర్‌కు రూ.5 వేల చొప్పున డబ్బులు తీసుకుని, గ్రామస్తులకు అవసరమైనంత ఇసుకను తరలించుకోవచ్చని, తమకు అనుమతి ఉందని చెప్పినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో తాము డబ్బులు చెల్లించి ఇసుకను తెప్పించుకున్నామని, అనంతరం అదే ఇసుకను అధికారులకు సమాచారం ఇచ్చి సీజ్ చేయించడంతో తీవ్రంగా నష్టపోయామని వారు వాపోతున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం తెచ్చుకున్న ఇసుక విషయంలోనే పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుంటే, మరోవైపు ఇసుక విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులతో పేదలు ఇళ్ల నిర్మాణాలను కొనసాగించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ వ్యవహారంపై సంబంధిత ప్రభుత్వ అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి, వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక తెచ్చుకునే పేద ప్రజలకు అనవసర ఇబ్బందులు కలగకుండా స్పష్టమైన నిబంధనలు అమలు చేయాలని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ఇసుక అడ్డంకిగా మారకుండా అధికారులు వెంటనే స్పందించాలని కర్కార గ్రామస్తులు కోరుతున్నారు.

## ధర్మసాగర్ లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

- స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**సి కె న్యూస్ ఆగస్టు 22 శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** ధర్మసాగర్ సుస్మిత ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం ధర్మసాగర్ తాసిల్దార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరైనారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధర్మసాగర్ గ్రామ ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డు మీ కుటుంబాలకు ఒక వజ్రాయుధమని, ఈ స్మార్ట్ కార్డుకు అంత విలువ ఉంది ఎట్టి పరిస్థితుల్లో దీనిని కుటుంబ సభ్యులు పోగొట్టుకోరాదు, ఈ కార్డులో మీ కుటుంబ సభ్యుల సమాచారం అంతా ఉంటుంది. ప్రతి కుటుంబ సభ్యులు ఈ కార్డును పదిలపరుచుకోవాలి, కుటుంబానికి ఉపయోగించుకోవాలి, మన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు తోడుగా ఉంటుంది, ప్రజలందరి మేలు కోరుతుంది, కాబట్టి ప్రజలకు ఏమేమి అవసరం ఉన్నవో గ్రహించి, ఉచిత సన్న బియ్యం, ఉచిత కరెంటు, వంటగ్యాసు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రైతుబంధు, బ్యాంకుల ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణము, బ్యాంకుల ద్వారా రైతులకు లోన్లు, ఇలా పేద ప్రజలకు నిత్యం అందిస్తూ ఉంది. ఈ అభివృద్ధిని తట్టుకోలేని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు అధికారం కోల్పోయి నిందలు వేస్తూ, ప్రభుత్వమును ఇబ్బంది పెట్టడం సరికాదు,ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ కనులు తెరిచి స్టేషన్ ఘనపూర్ వైపు చూడండి, తెలంగాణ రాష్ట్రం వైపు చూడండి అని హెచ్చరిస్తున్నా నన్నారు, కడియం శ్రీహరి స్టేషన్ఘన్పూర్ను అభివృద్ధి పదం వైపు తీసుకొని పోతుంటే మీ కండ్లకు అభివృద్ధి కనబడుట లేదా అనే బిఆర్ఎస్ పార్టీపై ఘాటుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యఉపాధ్యక్షు గుర్రపు ప్రసాద్, ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి, ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెసరు రమేష్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రస్తుత వార్డు మెంబర్లు మాజీ వార్డు మెంబర్లు,వివిధ గ్రామాల రేషన్ డీలర్లు ,ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్వహించిన పివిసి రేషన్ కార్డుల పంపిణీ...

**మల్దకల్ సి కె న్యూస్ ఆగస్టు22:** జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ మండలం కుర్తి రావులచెరువు: గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన నూతన పివిసి (ప్రజా) రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శరవేగంగా సాగుతోంది. గ్రామ సర్పంచ్ కె. భగవంతు మరియు గ్రామపంచాయతీ సెక్రటరీల సంయుక్త ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు ఈ కార్డులను పంపిణీ చేస్తున్నారు.



గ్రామంలో మొత్తం 400 మంది అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారులను అధికారులు గుర్తించారు. ఇందులో భాగంగా నిరంతరాయంగా సాగుతున్న ఈ పంపిణీ ప్రక్రియలో, నేటి వరకు 200 మందికి పైగా లబ్ధిదారులకు డిజిటల్ పివిసి కార్డులను విజయవంతంగా అందజేశారు. ప్రభుత్వం అందించిన ఈ స్మార్ట్ కార్డులు అందుకోవడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన లబ్ధిదారులకు కూడా వీలైనంత త్వరగా కార్డులను అందజేస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు.

# భూ దోపిడీకి కాంగ్రెస్ ప్రభుత్వ యత్నం

- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- నిషేధిత భూములు కోటి ఎకరాలకు ఎలా పెరిగాయి?
- రైతు రుణమాఫీపై తుమ్మల చర్చకు రావాలి
- పొంగులేటి క్షమాపణ చెప్పి తప్పించుకోలేరు
- జర్నలిస్టులకు 23 ఎకరాల ఇళ్ల స్థలాలు మంజూరు చేశాం



**సి కే న్యూస్ ప్రతినిధి** ఖమ్మం ప్రజల ఆస్తులను కొల్లగొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, కాంగ్రెస్ పార్టీ అంటేనే కబ్జాలు అనే పరిస్థితి నెలకొన్నదని మాజీ మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. శనివారం ఖమ్మం నగరంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ప్రజల ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత కలిగిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని క్షమాపణలు చెప్పినంత మాత్రాన ప్రజలు ఈ చర్యలను ఎలా సహిస్తారని ప్రశ్నించారు.

ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ భూభారతి పేరుతో దోపిడీకి పాల్పడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్షమాపణలు చెప్పి బాధ్యత నుంచి తప్పించుకోవాలని చూస్తున్నారని 22గా నిషేధిత భూముల విషయంలో గతంలో 8, 9 లక్షల ఎకరాలుగా ఉన్న భూములు ఇప్పుడు కోటి ఎకరాలకు ఎలా చేరుకున్నాయో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

రైతు రుణమాఫీ వంద శాతం పూర్తయిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెబుతున్నారని, అది నిజమని నిరూపించేందుకు ఏ గ్రామానికైనా వచ్చి రైతు రుణమాఫీపై బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. తన అంతు చూస్తానని మంత్రి వ్యాఖ్యలు చేస్తున్నారని, అయితే ముందుగా ప్రజల సమస్యలను పట్టించుకునే పరిస్థితిలో ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు.

ఖమ్మం జిల్లాలో ఎల్ నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో నీటి కొరత, సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉన్నప్పటికీ కనీసం ముగ్గురు మంత్రులు ఈ అంశంపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని ఆరోపించారు. రాజీవ్ సాగర్ నిర్మాణం పూర్తయిన ఏడాదికే లైనింగ్ కూలిపోయిందని, దీనిపై ప్రభుత్వం బాధ్యత వహించి ప్రజలకు సమాధానం చెప్పాలని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అలవికాని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని మండిపడ్డారు. పేదల ఇళ్లను కూల్చివేస్తూ ప్రభుత్వం పెదబొబ్బలు పెడుతోందని, పేదలను ఆదుకునేందుకు కృషి చేయకుండా వారి పొట్ట కొడుతోందని విమర్శించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో 23 ఎకరాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి, కేబినెట్ ఆమోదంతో జీవో జారీ చేయించానని పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. అయితే జర్నలిస్టుల సంక్షేమం కోసం కనీస చర్యలు కూడా చేపట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన విలువైన ఇళ్ల స్థలాలను జర్నలిస్టులకు కేటాయించడంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

ప్రజల ఆస్తులు, రైతుల సమస్యలు, పేదల ఇళ్లు, జర్నలిస్టుల సంక్షేమం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన సమాధానం ఇవ్వాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

## సామాజిక మాధ్యమాలపై బాలికలు అప్రమత్తంగా ఉండాలి



**చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి: భరోసా ఎస్సై షాహినా**

**సీకే న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 22 2026 వైరా న్యూస్:** బాలికలు సామాజిక మాధ్యమాల ప్రభావానికి లోనుకాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని భరోసా ఎస్సై షాహినా సూచించారు. సామాజిక మాధ్యమాలను ఉపయోగించే సమయంలో వ్యక్తిగత భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.

వైరా రోడ్డులోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యాసౌధ క్యాంపస్‌లో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై షాహినా మాట్లాడుతూ.. తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవడం, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం వల్ల అనేక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఫొటోలు, ఫోన్ నంబర్లు, ఇంటి చిరునామా, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు ఇవ్వకూడదని సూచించారు.

సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా వేధింపులకు గురిచేసినా, బెదిరించినా, అనుచిత సందేశాలు పంపినా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలకు విషయం తెలియజేయాలని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో 112కు, సైబర్ మోసాలకు సంబంధించి 1930కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చన్నారు. తప్పు చేసిన వ్యక్తిపై ఫిర్యాదు చేయడం బలహీనత కాదని, సమస్యను ధైర్యంగా ఎదుర్కోవడమే నిజమైన ధైర్యమని బాలికలకు సూచించారు.

### ఆరోగ్యంపై అవగాహన అవసరం

డాక్టర్ అమీనా మాట్లాడుతూ.. కిశోర దశలో శరీరంలో, మనసులో అనేక మార్పులు చోటుచేసుకోవడం సహజమన్నారు. వాటిపై అపోహలు, భయాలు, సిగ్గు లేకుండా సరైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఏదైనా ఆరోగ్య సమస్య ఎదురైతే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా వైద్య సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.

నెలసరి సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, శుభ్రమైన శానిటరీ ప్యాడ్లు లేదా ఇతర పరిశుభ్రమైన ఉత్పత్తులను వినియోగించాలని సూచించారు. శరీరానికి అవసరమైన పోషకాలు అందేలా పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పారు. బాలికలు అడిగిన ఆరోగ్య సంబంధిత సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ టీకా కీలకమని, అర్హత ఉన్న బాలికలు వైద్యుల సూచన మేరకు టీకా తీసుకోవాలని సూచించారు.

### మానసిక ధైర్యం అవసరం

డాక్టర్ సోహెల్ మాట్లాడుతూ.. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని అన్నారు. జీవితంలో ఎదురయ్యే అపజయాలు, సమస్యలు, నిరాశలను చూసి కుంగిపోకుండా సానుకూల ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు. సమస్యలను ఒంటరిగా ఎదుర్కొనే ప్రయత్నం చేయకుండా అవసరమైన సమయంలో కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, నిపుణుల సహాయం తీసుకోవాలని తెలిపారు. మానసిక సహాయం కోసం 14416కు ఫోన్ చేయవచ్చని చెప్పారు.

### బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన

ఎయిడ్ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే. శ్రీనివాస్ మాట్లాడుతూ.. బాల్య వివాహాల వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. బాల్య వివాహాలకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు, శిక్షలు, జరిమానాలపై విద్యార్థులకు వివరించారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, 2030 నాటికి బాల్య వివాహ రహిత భారతదేశం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 1098కు సమాచారం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కే. శ్రీనివాస్, ఎస్సై షాహినా, డాక్టర్ అమీనా, డాక్టర్ సోహెల్, డాక్టర్ అరుణ, భరోసా సెంటర్ ప్రతినిధులు రాజకుమారి, సంధ్య, భాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని: సీపీఐ సీనియర్ నేత జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, ఉద్యమ నాయకుడు కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని చింతకాని సీపీఐ మండల పార్టీ కార్యాలయంలో. సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారులిసందర్భంగా దూసరి గోపాలరావు మాట్లాడుతూ..సురవరం సుధాకర్‌రెడ్డి జీవితమంతా ప్రజా ఉద్యమాలకు కార్మిక కర్షక విద్యార్థి యువజన సమస్యల పరిష్కారానికి అంకితం పని చేశారని అన్నారు. సిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షులుగా పనిచేసి యువతను సామాజిక మార్పు వైపు నడిపించారనిలి తెలిపారు. రెండుసార్లు నల్గొండ పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికై పార్లమెంటులో పేదలు రైతులు కార్మికులు అణగారిన వర్గాల గొంతుకగా నిలిచారని పేర్కొన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలపై అచంచల విశ్వాసంతో సామ్రాజ్యవాదం మతతత్వం దోపిడీకి వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన పోరాటయోధుడు సుధాకర్‌రెడ్డి అని కొనియాడారు. అధికారం కోసం కాకుండా ప్రజల విముక్తి సామాజిక సమానత్వం దోపిడీ రహిత సమాజ స్థాపన కోసం కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడమే ఆయన లక్ష్యమని అన్నారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలనా విధానాలతో ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సుధాకర్‌రెడ్డి చూపిన కమ్యూనిస్టు ఉద్యమ పంథాలో ముందుకు సాగడమే ఆయనకు నిజమైన నివాళి అని దూసరి గోపాలరావు పేర్కొన్నారు కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోగుల వెంకన్న సిపిఐ నేరడ శాఖ సహాయ కార్యదర్శి మట్టా రవి. నాగరాజు గొర్రెముచ్చు రత్నాకర్ మెకానిక్ చారి కంచం రాజు శ్రీరామ సైదులు కొత్తకొండ్ల మురళి తదితరులు పాల్గొన్నారు



**అదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి** బూతు నియోజకవర్గం లోని. బజార్హత్నూర్ మండలం పిప్పిరి గ్రామ. సమీపంలో సబ్ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి ఐదు ఎకరాల భూమి పరిశీలిరూ. త్వరలోనే మార్కెట్ యార్డ్ నిర్మాణం పనులు ప్రారంభిస్తామని బోథ్ మార్కెట్ చైర్మన్ మల్లెపూలు సత్యనారాయణ పేర్కొన్నారు మార్కెట్ ఆర్డర్ ఏర్పాటు అయితే అక్కడ రైతు సరిపడే పంటలు క్రమ విక్రయానికి జరుపుకోవడానికి ఉపయోగపడే ఐదు ఎకరాల లో 5000 మెట్రిక్ టన్నుల ధాన్యం విలువ ఉండే విధంగా గోదా నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అంతేకాకుండా కార్యాలయం అది కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు టెండర్లు త్వరలోనే పిలవడం జరుగుతుందని జరుగుతుందని ఆరు కోట్ల రూపాయలతో మార్కెట్ యార్డ్ లో.కాంపౌండ్ వాల్ 2500 మెట్రిక్ టన్నుల సరిపడే గోదాం నిర్మాణం . ప్రతిపాదనలు పంపామని మార్కెట్ యార్డ్ మరింత అభివృద్ధి చేయడానికి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు

## చేగుంట స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్స్

- బ్యాటరీ టెస్ట్ ద్వారా ఈనెల 30 నుండి 31 వరకు ఎంపిక
- జిల్లా ఇన్చార్జ్ అదన కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్

**ఆగస్టు 22 (సీ కే న్యూస్) చేగుంట:** మెదక్ జిల్లాలోని చేగుంటలో కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి బాలికల గురించి గిరిజన సంక్షేమ క్రీడా పాఠశాలలో 5వ, 6వ,7వ మరియు 8వ తరగతిలో ప్రవేశాలను బ్యాటరీ టెస్ట్ ద్వారా నిర్ణయిస్తున్నట్టు జిల్లా ఇంచార్జ్ అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు చేగుంట లోని గురుకులంలో ఈనెల 30 31 వ తేదీల్లో ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00జూఎ గంటల వరకు విద్యార్థినిలు కులం, ఆదాయం,బోనఫైడ్ ధ్రువీకరణ పత్రాలు తీసుకొని బ్యాటరీ టెస్ట్ కి ఆధార్ కావాలన్నారు 5వ తరగతిలో ఎస్టీ 35 ఎస్సీ 5 బిసి 5 ఓసి 5 మైనారిటీ 5 స్పోర్ట్స్ 1., 6వ తరగతిలో ఎస్టీ 27 ఏడవ తరగతిలో ఎస్సీ 3, 8వ తరగతిలో ఎస్టీ 3 ఖాళీలు ఉన్నాయన్నారు గురుకులం నియమ నిబంధనల ప్రకారం విద్యార్థినుల ఎంపిక చేస్తామన్నారు రాష్ట్రంలోని గిరిజనులందరూ పాల్గొనే అవకాశం ఉందని చెప్పారు

# రవాణా కష్టాలు తీర్చాలి డిపో మేనేజర్‌కు వినతి పత్రం....

**గట్టు సి కే న్యూస్ ఆగస్టు 22 :**జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని పెంచికలపాడు గ్రామానికి తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ కే. ఆంజనేయులు, ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ మరియు గ్రామ ప్రజలు కలిసి గద్వాల బస్సు డిపో మేనేజర్ (ఇవీ) శ్రీధర్ బాబుకు శనివారం వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ కే. ఆంజనేయులు మాట్లాడుతూ.. గ్రామంలో బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల నిత్యం వందలాది మంది ప్రజలు, కూలీలు, ముఖ్యంగా ఉన్నత చదువుల కోసం పట్టణాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, సమయానికి గమ్యస్థానాలకు చేరుకోలేకపోతున్నారని డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ప్రజల రవాణా కష్టాలను గుర్తించి, ఉదయం మరియు సాయంత్రం వేళల్లో పెంచికలపాడు గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీసును నడపాలని వారు కోరారు.

దీనిపై గద్వాల డిపో మేనేజర్ శ్రీధర్ బాబు సానుకూలంగా



స్పందించారు. గ్రామస్తుల విజ్ఞప్తిని పరిశీలించి, ఉన్నతాధికారుల అనుమతితో త్వరలోనే పెంచికలపాడు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**సి కె న్యూస్ ప్రతినిధిఆదిలాబాదు: జిల్లా:**దివ్యాంగుల సమగ్ర వికాసం, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, గిరిజన, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ఉట్నూరులోని కేబీ కాంప్లెక్స్‌లో మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీ' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమాజంలో దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకుండా ఆత్మగౌరవంతో జీవించేందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను, పరికరాలను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ.. దివ్యాంగులకు అవసరమైన ఆధునిక పరికరాలు, సంక్షేమ పథకాలను అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, సమాజంలో వారు ఎవరిపైనా ఆధారపడకుండా ముందుకు సాగేందుకు ఈ ఉపకరణాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు.

అనంతరం దివ్యాంగులకు 30.68 లక్షల విలువగల 26 ఉపకరణాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ఎమ్మెల్సీ దండె విఠల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, పలువురుప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# పాఠశాలలు ప్రారంభమై 2 నెలలు గడిచినా,



- ప్రభుత్వ విద్యార్థులకు అందని దుస్తులు,
- నూతన దుస్తుల కోసం పిల్లలారా సాకేతం,
- ఆగస్టు 15 కు అందని దుస్తులు,
- ఎందుకు ఆలస్యం ప్రభుత్వ చదవడం కారణమా

**ఆగస్టు 22 (సీ కే న్యూస్) చేగుంట :**రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు ఇవ్వనున్న దుస్తులు ఇప్పటివరకు ఎక్కడ ఇచ్చిన దాఖలు లేవు, ఈ సమస్య ఈ ఏడాది ఒక్కటే కాదు. ప్రతి ఏటా,ఏ, ప్రభుత్వం ఉన్న ఈ ఇదే కథ. జూన్ 12న బడులు తెరిచి ఆగస్టు 15 వచ్చినా ఇంకా సగం మంది పిల్లలకు డ్రెస్ రాలేదు.

**అసలు సమస్య ఏమిటి**

పిల్లలు పడుతున్న ఇబ్బందులు

ఒకే డ్రెస్ గత ఏడాది డ్రెస్ పొట్టిగా అయిపోయి, చిరిగిపోయి వస్తున్నారు,

ఆత్మన్యూనత ప్రైవేట్ స్కూల్ పిల్లలు 2 జతల కొత్త డ్రెస్ లో వస్తుంటే, ప్రభుత్వ పిల్లలు మాత్రం పాత డ్రెస్ తో విసిగిపోతూ సిగ్గుపడుతున్నారు, డ్రెస్ లేదు, బడికి రాను అని కొందరు మానేస్తున్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు

**ఎందుకు ఇంత ఆలస్యం అవుతుంది,**

టెండర్లు ఆలస్యం క్లాత్ కొనడానికి టెండర్ పిలవడంలోనే మార్చి నుంచి జూన్ దాటిపోతుంది, కుట్టు మిషన్ సమస్య ప్రభుత్వం క్లాత్ ఇస్తుంది, కానీ కుట్టుకోవడానికి డబ్బు రావడం లేదు. వచ్చినా కేవలం రూ. 50-75 మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుంది, కొలతలు తీసుకోరు ఒకే సైజు క్లాత్ ఇస్తే పిల్లలకు సరిపోవడం లేదు,

**పంపిణీ లోపం**

మండలానికి వచ్చినా స్కూల్ కి చేరడం లేదు, ప్రభుత్వ స్కూల్ డ్రెస్ రంగు వెలిసిపోయే క్లాత్ పల్చగా ఉంటుంది, ప్రభుత్వం పిల్లలకిచ్చే క్లాత్ మంచి క్వాలిటీ, కలర్ గట్టిగా ఉండే బట్ట ఇవ్వాలి, కుట్టు విషయానికొస్తే కుట్టు అస్తవ్యస్తంగా , లూజుగా ఉంటుంది, ఫిట్టింగ్ ఫినిషింగ్ బాగుండదు,కుట్టు ఫిట్టింగ్ బాగా చేయాలి, పిల్లలకు ఇచే టై, బెల్ట్, ఐడి కార్డు పిల్లలకు గర్వంగా ఉండాలి

పిల్లలకు యూనిఫామ్ పై గౌరవం పెరుగుతుంది,

అందుకే తల్లిదండ్రులు ఫ్రీ అయినా డ్రెస్ బాగుంటే చాలు, మా పిల్లలు ప్రైవేట్ స్కూల్ పిల్లల్లా కనిపించాలి,అని వారి కోరిక,

ప్రవేట్ పాఠశాలల వద్ద ప్రభుత్వ పాఠశాలలే ముద్దు,అని పిలవాలి, చదువు విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణికి వెళ్లొద్దు అని వారు కోరారు,

**కుట్టు మిషన్ విషయంలో ప్రధాన లోపం పరిష్కారం**

ఇదే అతి పెద్ద సమస్య. ప్రభుత్వం క్లాత్ ఇచ్చి చేతులు దులుపుకుంటుంది.ప్రస్తుత పరిస్థితి టైలర్ కి రూ. 75 ఇస్తారు. బయట మార్కెట్ లో ఒక జత కుట్టుకు రూ. 250-300 అవుతుంది

అందుకే టైలర్లు కుట్టరు, నాసిరకంగా కుడతారు, నాణ్యత తనిఖీ జిల్లా కలెక్టర్, ఎంఈఓ లు ప్రతి స్కూల్ లో డ్రెస్ క్వాలిటీ చెక్ చేయాలి,బడులు తెరిచే నాటికి డ్రెస్ రెడీగా ఉండాలి ప్రభుత్వానికి వినతి, చదువు ఫ్రీ, బుక్స్ ఫ్రీ, మధ్యాహ్న భోజనం ఫ్రీ కానీ డ్రెస్ మాత్రం ఫ్రీ కాదు, అది ప్రభుత్వానికి గౌరవం ఉంటుంది,

అప్పుడే మన ఊరి మన బడి నిజమవుతుంది. తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ బడినే నమ్ముతారు.

# 1300 దేశీదారు మద్యం బాటిళ్లు స్వాధీనం

- ప్రధాన నిందితుడు అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు
- మహారాష్ట్ర నుంచి భీంసరి గ్రామానికి అక్రమంగా తరలిస్తుండగా పట్టివేత
- కారు, మొబైల్ ఫోన్ స్వాధీనం.. ఇద్దరిపై కేసు నమోదు
- ఆదిలాబాద్ టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. నాగరాజు

**సీకే న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ జిల్లా,**ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా దేశీదారు మద్యాన్ని తరలిస్తున్న ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆదిలాబాద్ టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. నాగరాజు తెలిపారు.

శుక్రవారం విశ్వసనీయ సమాచారం మేరకు ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డు వద్ద పోలీసులు అనుమానాస్పదంగా ఉన్న కారును తనిఖీ చేయగా, అందులో 13 బాక్సుల్లో 90 ఎంఎల్ పరిమాణం గల మొత్తం 1300 దేశీదారు మద్యం బాటిళ్లు ఉన్నట్లు గుర్తించారు. దీంతో కారులో మద్యం తరలిస్తున్న ప్రధాన నిందితుడు సిర్పురే జనార్ధన్‌ను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ఆదిలాబాద్ రూరల్ మండలం భీంసరి గ్రామానికి చెందిన సిర్పురే జనార్ధన్ మహారాష్ట్రలోని చాంకా గ్రామానికి వెళ్లి గజానన్ రాములు బట్టిన్వార్ ఏ గజ్జు వద్ద రూ 1,28,700/- విలువ గల 1300 (90ఎం్రీ) దేశీదారు మద్యం బాటిళ్లను కొనుగోలు చేసినట్లు తెలిపారు. అనంతరం వాటిని అక్రమంగా ఆదిలాబాద్ జిల్లాకు తరలించి విక్రయించి సొమ్ము చేసుకునే ప్రయత్నం చేసినట్లు వెల్లడించారు.

పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మార్కెట్ యార్డు వద్ద వాహన తనిఖీలు చేపట్టి నిందితుడిని పట్టుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. నిందితుడి వద్ద నుంచి 1300 దేశీదారు మద్యం బాటిళు ్లు, ఒక కారు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.



ఈ వ్యవహారంలో మద్యం విక్రయించిన మహారాష్ట్రకు చెందిన గజానన్ రాములు బట్టిన్వార్ ఏ గజ్జుపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయించడం, తరలించడం, నిల్వ చేయడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**నిందితుల వివరాలు:**

1. సిర్పురే జనార్ధన్ (48) తండ్రి అడెల్లు, నివాసం భీంసరి గ్రామం, ఆదిలాబాద్ రూరల్ మండలం, ఆదిలాబాద్ జిల్లా. ప్రధాన నిందితుడు.. అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు.
2. గజానన్ రాములు బట్టిన్వార్ ఏ గజ్జు (40) తండ్రి రాములు, నివాసం చాంకా గ్రామం, యవత్మాల్ జిల్లా, మహారాష్ట్ర. నిందితుడు.

పోలీస్ సిబ్బందికి ఎస్పీ అభినందనలు

ఈ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచి అక్రమ మద్యం తరలింపును అడ్డుకోవడంలో కీలకంగా వ్యవహరించిన కానిస్టేబుళ్లు విట్టల్, క్రాంతిలను జిల్లా ఎస్పీ శుక్రవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. వారికి ప్రశంసా పత్రాలతో పాటు నగదు రివార్డులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. నాగరాజు, ఎస్ఐలు అఖిల్, ప్రణయ్, కానిస్టేబుళ్లు క్రాంతి, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలపురంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డుల పంపిణీ.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫుడ్ సెక్యూరిటీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా చింతకాని మండలం తిరుమలపురం గ్రామంలో శనివారం ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

సివిల్ సప్లై శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ నంబర్ 2242024 పరిధిలోని లబ్ధిదారులకు ఫుడ్ సెక్యూరిటీ కార్డులను అందజేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.

ఈ కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, గ్రామ ఉపసర్పంచ్ గోగుల నాగమణి, , జీపీవో నక్క భాస్కర్, గ్రామ సెక్రెటరీ కొండపల్లి ఉమారాణి, వార్డు సభ్యులు బల్లి రామకృష్ణ, దారెల్లి సురేష్, రేషన్ డీలర్ బెల్లంకొండ కళ్యాణ్,బండి కొరి వీరయ్య, బల్లి వీరయ్య, మేటు మడిపల్లి రామకృష్ణ, చాపలమడుగు జోగయ్య, బండి చంద్రావు, బండి లక్ష్మీపతి,గ్రామపంచాయతీ సిబ్బంది, రేషన్ డీలర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మినేనిపాలెం గ్రామంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డుల పంపిణీ.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫుడ్ సెక్యూరిటీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా చింతకాని మండలం తిమ్మినేని పాలెం గ్రామంలో శనివారం ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు

ఈ కార్యక్రమంలో తిమ్మినేనిపాలెం గ్రామ సర్పంచ్ కొమ్ము ప్రభు ఉపసర్పంచ్ కూచిపూడి బుచ్చిబాబు వార్డ్ నెంబర్ షేక్ మీరాసాహెబ్ మాజీ సొసైటీ డైరెక్టర్ ఆళ్ల శ్రీనివాసరావు జీపీవో నక్క భాస్కర్ కార్యదర్శి

గండు శశికళా రేషన్ డీలర్ బండి యాకోబ్ వీఆర్ఏ షేక్ జానీ ఫీల్డ్ అసిస్టెంట్ స్వరూపలిలబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన లబ్ధిదారులకు పీవీసీ రేషన్ కార్డుల పంపిణీ....



**మల్దకల్ ఆగస్టు 22:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం చర్ల గార్లపాడు గ్రామంలోని అర్హులైన పేద ప్రజలందరికీ ప్రభుత్వం మంజూరు చేసిన నూతన పీవీసీ( పీవీసీ ) రేషన్ కార్డులను గ్రామ పంచాయతీ ప్రభావతి సర్పంచ్ జి. రాముడు శనివారం పంపిణీ చేశారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామంలో అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఈ కార్డులు అందేలా వీరు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలనే ఉద్దేశంతోనే ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. డిజిటల్ పీవీసీ రేషన్ కార్డుల ద్వారా భవిష్యత్తులో రేషన్ సరుకుల పంపిణీ మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. తమకు రేషన్ కార్డులు సకాలంలో అందించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, స్థానిక ప్రజాప్రతినిధులకు మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సీతంపేట గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఉండాలనే ఉద్దేశంతో చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంను ఈరోజు సీతంపేట గ్రామంలో ప్రారంభించిన సర్పంచ్ ఆళ్ల మణి -పానకాలరావు .

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాల రమేష్, జీపీఓ పాషా, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు,గ్రామ పెద్దలు కాటమనేని పుల్లయ్య, ఆవుల లింగయ్య, నర్సింగుల భిక్షమయ్య మరియు లబ్దిదారులు పాల్గొన్నారు .

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఇంకా అర్హత ఉండి రేషన్ కార్డు లేని వారు వెంటనే తీసుకొని ప్రజా ప్రభుత్వం పేదలకు పంపిణి చేస్తున్న సన్న బియ్యం ను పొందాలని విజ్ఞప్తి చేసారు.

# రూ.30 లక్షల భూ మోసం కేసులో నిందితుడి అరెస్ట్

- ప్రభుత్వం నుంచి ప్రత్యామ్నాయ భూమి పొందిన అనంతరం ప్లాట్లుగా మార్చి విక్రయం
- మావల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు.. ప్రధాన నిందితుడు అరెస్ట్
- మావల ఎస్‌హెచ్‌ఓ బి.డి. ప్రేమ్ కుమార్




**సీకే న్యూస్ ప్రతినిధి.ఆదిలాబాద్ జిల్లా,**
మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని దస్నాపూర్ గ్రామానికి చెందిన భూమి విషయంలో మోసం, నమ్మకద్రోహానికి పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు మావల ఎస్‌హెచ్‌ఓ బి.డి. ప్రేమ్ కుమార్ తెలిపారు.

ఫిర్యాదుదారు జక్కుల నారాయణకు దస్నాపూర్ గ్రామంలోని సర్వే నం.21/1, నూతన సర్వే నం.21/18లోని భూమిలో ప్లాట్ నం.37ను 1987లో రిజిస్ట్రేషన్ ద్వారా విక్రయించినట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వం సదరు భూమిని స్వాధీనం చేసుకోవడంతో, భూ యజమాని ఆరే లసుంబాయి తన భూమికి బదులుగా ప్రభుత్వం నుంచి ప్రత్యామ్నాయంగా సర్వే నం.72/33, 72/27లో మొత్తం 10 ఎకరాల భూమిని పొందినట్లు పేర్కొన్నారు.

అయితే ఇప్పటికే విక్రయించిన భూమిని ప్రభుత్వానికి చూపించి ప్రత్యామ్నాయ భూమి పొందిన అనంతరం, ఆ భూమిని కూడా ప్లాట్లుగా మార్చి ఇతరులకు విక్రయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు రావాల్సిన ప్రత్యామ్నాయ ప్లాట్ ఇవ్వాలని కోరినప్పటికీ నిందితులు నిరాకరించి బెదిరింపులకు పాల్పడ్డారని ఫిర్యాదుదారు తెలిపారు. దీంతో తనకు సుమారు రూ.30 లక్షల నష్టం వాటిల్లిందని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

ఈ కేసులో ప్రధాన నిందితుడైన దరట్ల జీవన్‌ను 21.08.2026న అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మరో నిందితురాలు ఆరే లసుంబాయి పరారీలో ఉన్నట్లు, ఆమె కోసం గాలింపు కొనసాగుతున్నట్లు ఎస్‌హెచ్‌ఓ బి.డి. ప్రేమ్ కుమార్ తెలిపారు.

నిందితుల వివరాలు:

1. దరట్ల జీవన్ -- తండ్రి: దరట్ల అబ్బన్న, వయస్సు: 66 సంవత్సరాలు, వృత్తి: రిటైర్డ్ టీచర్, నివాసం: ఓల్డ్ హౌసింగ్ బోర్డు, ఆదిలాబాద్. అరెస్ట్: 21.08.2026.
2. ఆరే లసుంబాయి -- భర్త: నర్సింలు. పరారీలో ఉంది.

క్రైం నం.163/2026, సెక్షన్లు 420, 406 తీ/ష 3(5) దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు మావల ఎస్‌హెచ్‌ఓ బి.డి. ప్రేమ్ కుమార్ తెలిపారు.

# ముమ్మరంగా దోమల నివారణ మందు పిచికారీ...

ప్రజల ఆరోగ్యమే నా ధ్యేయం సర్పంచ్ పద్మ వెంకటేష్ నాయక్.





**మల్దకల్ ఆగస్టు 22 :** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం నేతివానిపల్లి తాండ గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నేతివానిపల్లి తాండ గ్రామ సర్పంచ్ పద్మ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలో ముమ్మరంగా దోమల నివారణ మందు (ఫాగింగ్) పిచికారీ చేయించారు. గ్రామంలోని అన్ని వీధులు, మురుగు కాలువలు, మరియు నివాస ప్రాంతాల పరిసరాలలో ఈ పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ, వర్షాకాలంలో దోమల వల్ల డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కేవలం పారిశుధ్యమే కాకుండా, నేతివాన్పల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

సర్పంచ్ గ్రామ ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని,తక్షణమే స్పందించి మందు పిచికారీ చేయించడం పట్ల గ్రామ ప్రజలు మరియు యువత హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.ు

# ప్రయాణికులకు భక్తులకు అందుబాటులో దిల్సుఖ్నగర్ డిపో నుండి వేములకొండ మత్స్యగిరి గుట్ట వరకు బస్సు ప్రారంభం.

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో.



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 22.** దిల్సుఖ్ నగర్ బస్సు డిపో నుండి మత్స్యగిరి గుట్టకు బస్సు ఉదయం సాయంత్రం బస్సు సౌకర్యం ఏర్పాటు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారిని కోరడం జరిగింది ఎమ్మెల్యే లెటర్ ప్యాడ్ ఇవ్వడం జరిగింది దిల్సుఖ్నగర్ డిపో మేనేజర్ వెంటనే స్పందించి మచ్చగిరి గుట్టకు బస్సు పంపీయడం జరిగింది మత్స్యగిరి గుట్ట చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బస్సు ప్రారంభం చేసినారు ఇట్టి కార్యక్రమంలో గుట్ట డైరెక్టర్లు మరియు ఆరూరు వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు మచ్చ గిరి గుట్ట కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ గారి అధ్యక్షతన జరిగిన ఆదిలాబాద్ జిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**సి కె న్యూస్ ప్రతినిధి అదిలాబాద్ జిల్లా**
అధికారులపై ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆగ్రహం
జంతువులకు ఉన్న ప్రాధాన్యత మనుషులకు లేదు
ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబి కాంప్లెక్స్ లో గౌరవ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ గారి అధ్యక్షతన ఆదిలాబాద్ జిల్లా గిరిజన సంక్షేమం, సాంఘిక సంక్షేమం, దివ్యాంగుల శాఖల అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు
రాష్ట్ర మంత్రి వచ్చి దివ్యాంగులకు సైకిళ్ళు అందజేసే విషయం కనీసం ఎమ్మెల్యేలకు సమాచారం లేదని మండిపడ్డారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలకు అధికారులు కనీసం సమాచారం ఇవ్వకపోవడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. వందలాది ఏండ్లుగా మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులకు కొత్తగా తీసుకొచ్చిన చట్టాలతో ఇబ్బందులు పెట్టడం సమంజసం కాదని, అటవీ అధికారులు హింసించడం మానుకోవాలన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదవడానికి ఆసక్తి చూపిస్తున్నప్పుడు ప్రభుత్వం వాళ్ళకి సహకరించి ప్రభుత్వ పాఠశాలల్లో సీట్లను పెంచాలని డిమాండ్ చేశారు. పిల్లలకు మెరుగైన విద్య అందించడం ముఖ్యం, చదువే భవిష్యత్తు నిర్మిస్తుంది కానీ ఇతర పనులు కాదని అన్నారు. గతంలో గిరిజనులతో కలకళలాడిన ఐటిడిఎలు ఇప్పుడు కనీసం గెట్ వద్దకు కూడా ప్రజలు రాక దివాలగా మారాయి. వాటికి నిధులు కేటాయించి అధికారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి దృష్టికి పలు కీలక అంశాలను తీసుకెళ్లిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

1. ఫారెస్టు అధికారులు అమాయక గిరిజనులను ఇబ్బందులు పెట్టడం మానుకోవాలి.
2. ప్రభుత్వ పాఠశాలల్లో సీట్లు పెంచి విద్యార్థుల భవిష్యత్తుకు సహకరించాలి.
3. ఐటిడిఎను అభివృద్ధి చేసి వాటికి అధికారం ఇవ్వాలి.
4. ఎస్సి కార్పొరేషన్ ద్వారా నియోజకవర్గంలో గల బోర్లు, మోటర్ల సమస్యలు తీర్చాలి.
5. చీఎ 44 జాతీయ రహదారిపై ఉండే నెరడిగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అటవీశాఖ భూమి అని తిప్పలు పెట్టడం సరికాదు.
6. పోడు పట్టాల రైతులకు ఇబ్బందులు పెట్టొద్దు.
7. జంతువుల కోసం ఫ్లైవర్లు నిర్మిస్తున్నారు కానీ గిరిజనులను కనీసం కనికరించట్లేదు.

# చేగుంట టు మెదక్ వెళ్లే రైల్వే బ్రిడ్జి పనులు ప్రారంభం,



- పోలీస్ అధికారులు
- ప్రజలకు సలహా సూచనలు,

**ఆగస్టు 22 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో మండలంలోని ప్రజలతోపాటు వివిధ పరిశ్రమల ప్రతినిధులతో చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సిఐ సైదా నాయక్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూప్రాణి ఎస్పీ నరేందర్ గౌడ్ హాజరయ్యారు, రేపటి నుండి ప్రారంభం కానున్న ఆర్ఓబి పనుల ద్వారా వాహనాలు చేగుంట నుండి చిన్న శంకరంపేట్ పరిశ్రమలకు వెళ్లే వాహనాలు అదేవిధంగా మెదక్ వెళ్లే వాహనాలు వెళ్లే రూట్లను ప్రజలకు తెలిపారు, సుమారు రెండు సంవత్సరాల పాటు కొనసాగుతున్న ఈ పనుల ద్వారా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని డిఎస్పి నరేందర్ గౌడ్ పరిశ్రమల ప్రతినిధులకు ప్రజలకు సూచించారు, బైకులు ఆటోలు కార్లు చిన్న శంకరంపేట నుండి చేగుంటకు రావాలంటే వడియారం బ్రిడ్జి వద్ద నుండి వెళ్లాలని వారు సూచించారు, ఈ సందర్భంగా పొలంపల్లి సర్పంచ్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పొలంపల్లి గ్రామం నుండి చేగుంట మండల కేంద్రానికి విద్యార్థులు చదువుకోవడానికి రావడం జరుగుతుందని పనులు కొనసాగుతున్న సమయంలో చేగుంటకు రావాలంటే విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని రోడ్డు మరమ్మతులు చేపడితే కొంత సమస్య నెరవేరుతుందని అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించి విద్యార్థుల చదువుకో ఆటంకం కలగకుండా చూడాలని ఆమె కోరారు, వడియారం సర్పంచ్ సాయి కుమార్ గౌడ్ మాట్లాడుతూ చేగుంట నుండి మెదక్ వెళ్లే దారిలో వడియారం శివారులో బ్రిడ్జి వద్ద విద్యుత్ సరఫరా లేకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అదేవిధంగా ఇద్దరు వ్యక్తులు అక్కడ ఏర్పాటుచేసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా వాహనదారులకు సూచించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు, చేగుంట ఉపసర్పంచ్ రఫీ మాట్లాడుతూ మక్క రాజుపేట వెళ్లే రోడ్డులో అదే విధంగా వడియారం బ్రిడ్జి వద్ద మార్చాల్సిన ఏర్పాటు చేసి వాన దారులకు రోడ్డు మార్గాలను తెలుపాలని కోరారు, సీఐ సైదా నాయక్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు గ్రామాలలో చాటింపు చేయించి ఆరోబి పనులు పూర్తయ్యె వరకు ఏ వాహనాలు ఏ రూట్లో వెళ్ళాలో ప్రజలకు తెలిసే విధంగా చూడాలని ఏవైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తేవాలని తెలిపారు, డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ బైకులు ఆటోలు కార్లు చేగుంట నుండి మెదక్ వెళ్లాలంటే వడియారం సమీపంలోని వెంచర్ల నుండి ఆ బ్రిడ్జి కింద వెళ్లాలని భారీ వాహనాలు ఏవైనా వస్తే రామాయంపేట మీదుగా వెళ్లాలని సూచించారు పరిశ్రమలకు వచ్చే వాహనాలను పరిశ్రమ యాజమాన్యం గుర్తించి ముందే వారికి సమాచారం అందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు, వడియారం సమీపంలో ఉన్న బ్రిడ్జి వద్ద విద్యుత్ దీపాలు వేయిస్తామని చేగుంట నార్సింగ్ చిన్న శంకరంపేట తదితర ప్రాంతాలలో ఇద్దరు వ్యక్తులను ఏర్పాటు చేసి ఏ వాహనం ఎక్కడి నుండి వెళ్ళాలో వారికి మార్గాలను సూచించడం జరుగుతుందని తెలిపారు, పరిశ్రమలకు ఏవైనా భారీ వాహనాలు హైదరాబాద్ నుండి చిన్న శంకరంపేట మండలానికి వచ్చేవి ఉంటే వయా నర్సాపూర్ మీదుగా రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి సర్పంచ్ రాజ్యలక్ష్మి వడియారం సర్పంచ్ సాయి కుమార్ గౌడ్ చేగుంట ఉపసర్పంచ్ రఫీ నాయకులు కొండి స్వామి తోపాటు వివిధ పరిశ్రమల ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం బీసీలను విస్మరిస్తే జాతీయ స్థాయిలో నిరసనలు చేపడతాం.




- నవంబర్ నెలలో పార్లమెంటుని ముట్టడిస్తాం.
- బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్.

**సి కె న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు ఆగస్టు 22.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ పాల్గొని

వలిగొండ మండలం బిసి సంగం అధ్యక్షులు సాయిని యాదగిరి సమక్షంలో ప్రెస్ మీట్ నిర్వహించి మీడియా ద్వారా మాట్లాడినారు.

సెప్టెంబర్ నెల24న బీసీ సంఘాల ఆధ్వర్యంలో, బిసి కులాల జనగణన చేపట్టాలని జాతీయ స్థాయిలో శాంతి యుతంగా నిరసనలు, సెప్టెంబర్ 25న హైదరాబాదులో బీసీ సంఘాల సమక్షంలో ప్లీనరీ సమావేశాలు,

నవంబరు నెలలో జాతీయస్థాయిలో బీసీ సంఘాల సమక్షంలో జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షుల ఆధ్వర్యంలో పార్లమెంటు ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని మీడియా ద్వారా మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్,యువజన సంఘం జిల్లా అధ్యక్షులు వరికుప్పల మధు, వలిగొండ పట్టణం యువజన సంఘం అధ్యక్షులు నానంచర్ల రమేష్, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు పాటి కొండ విక్రమ్, యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు నరేష్ ప్రజాపతి, గూడూరు భాస్కర్, పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కుల పోరాట సమితి



**సీకే న్యూస్ ప్రతినిధి ఆదిలాబాద్ జిల్లా**
తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ -ూనూూ
పిలుపు మేరకు హలో ఆదివాసీ ఛలో ఉట్నూర్ ఝూూ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి!!
తుడుందెబ్బ, గొండ్వాన పంచాయితీ రాయి సెంటర్స్,ూూఖ, ూమీూ, ూ=ూ. ూూ,ూజుఔజూూ,ూఖూ, ఆధార్ సొసైటీల ఆధ్వర్యంలో ఆగస్టు 24నా ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయండి

**డిమాండ్స్**

చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి దాని కోసం కమిషన్ నియమించాలి
సుప్రీంకోర్టులో 1/70, చట్టాన్ని సవరించాలని,కేసు వేసిన గిరిజనేతరులపై చర్యలు తీసుకొని ఆదివాసీల పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వామే పిటిషన్ వేయాలి
ఏజెన్సీ ప్రాంతంలో1/70,పెసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి
జీవో నెంబర్ 109 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో పోలీస్ ఉద్యోగాలలో 75% రిజర్వేషన్ ఆదివాసులకు ఇవ్వాలి
జీవో ఎంఎస్ నెంబర్ 3,ను యధావిధిగా కొనసాగించాలి అటవీ భూములు సాగు చేస్తున్న ఆదివాసులకు రి సర్వే చేసి 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు జారీ చేయాలి
ఆదివాసి నిరుద్యోగుల కోసం స్పెషల్ డిఎస్సి వేయాలి ఐటీడీఏ పరిధిలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి
ఉద్యమబివందనాలతో
ఆదివాసీ హక్కుల పోరాట సమితి
తుడుందెబ్బ సొనాల మండల కమిటీ
అధ్యక్షులు జుగ్నక్ మారుతి ఉప అధ్యక్షులు రాయి సిడం జాకెస్ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేష్ మెస్రం భూమన్న సార్మేడి తొడసం లక్ష్మణ్ సోయం బాపూరావు గంగాధర్ ఆత్రం కిషన్ కోవా మెస్రం లాలురామ్ ఆత్రం శంకర్ మండల ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ట్రీ పార్క్ లో పిచ్చి మొక్కలు తొలగింపు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు 22-8-2026 శనివారం నా గద్వాల మున్సిపాలిటీ లోని 36వ వార్డ్ వడ్డేవిధీలో ఉన్న ట్రీ పార్క్ లో పిచ్చి మొక్కలు పెరగడం తో వార్డ్ ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొన బి. ఆర్. ఎస్. పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ కమ్మరి సునీత రాము వార్డ్ ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని అక్కడ ఉన్న ట్రీ పార్క్ లో ఉన్న పిచ్చి మొక్కలను తోలగించడం జరిగింది
మున్సిపల్ కౌన్సిలర్ కమ్మరి సునీత రాము మాట్లడుతు చేట్లను నాటి చేట్లను పెంచి మన చుట్టు ఉన్న కాలుష్యాన్ని కాపాడుకోవాలని చెప్పడం జరిగింది
ఈకార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విశ్వబ్రాహ్మణ జర్నలిస్టులకు ఘన సన్మానం



**సీకే న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 22 2026:** స్తంభాద్రి ఖమ్మం నగర స్వర్ణకార సంఘం, బులియన్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ జర్నలిస్టులకు ఘన సన్మానం నిర్వహించారు. నగరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులకు ఘన స్వాగతం పలికి, శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు తూములూరి సత్యం నారాయణ, ఖమ్మం జిల్లా విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగార్జునపు బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష నరసింహచారి, నెమలికొండ గోవిందాచారిలను స్వర్ణకార సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు గారోజు వీరభోగ వసంతరాయులు (వసంత బాబు), ప్రధాన కార్యదర్శి కోటగిరి నాగేశ్వరాచారి, కోశాధికారి ర్యాలీ బ్రహ్మజీ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. సమాజ సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు విశ్వబ్రాహ్మణ సమాజ అభివృద్ధి, సంఘం బలోపేతానికి జర్నలిస్టులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవడంలో జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు ఆకాంక్షించారు. విశ్వబ్రాహ్మణ సమాజ అభివృద్ధి కోసం భవిష్యత్‌లోనూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ సన్మాన కార్యక్రమంలో స్వర్ణకార సంఘం, బులియన్ మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరేడ్ గ్రౌండ్‌లో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం

**తెలంగాణ విమోచన ఉత్సవ సమితి కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 22 :**హైదరాబాద్: సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. గత ఐదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమాల నిర్వహణ, ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు.

తెలంగాణ విమోచన ఉత్సవ సమితి కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. విమోచన పోరాట చరిత్రను ప్రజలకు, ముఖ్యంగా యువతకు తెలియజేసేలా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు, వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ విమోచన పోరాటంలో కీలక పాత్ర పోషించిన షోయబుల్లా ఖాన్‌కు నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. 'ఇమ్రోజ్' పత్రిక సంపాదకుడిగా నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలంతో పోరాడిన షోయబుల్లా ఖాన్‌ను 1948 ఆగస్టు 22న రజాకారులు దారుణంగా హత్య చేశారు. ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ నాయకులు నివాళులు అర్పించారు.

ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, బంగారి శృతి, తెలంగాణ విమోచన ఉత్సవ సమితి సభ్యులు కప్పర ప్రసాద్, సందీప్ సాయి, రవీందర్ రావు, రాష్ట్ర బీజేపీ పదాధికారులు, జీహెచ్ఎంసీ పరిధిలోని ఎనిమిది జిల్లాల బీజేపీ అధ్యక్షులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పంటలు ఎండిపోయి కన్నీరు పెడుతున్న మల్దకల్ మండల రైతాంగం...



**మల్దకల్, ఆగస్టు 22:**
ప్రకృతి కరుణించక, వర్షాలు ముఖం చాటేయడంతో..
మల్దకల్ మండల పరిధిలోని రైతాంగం తీవ్ర ఆందోళనలో మునిగిపోయింది. ఆకాశం వైపు నల్లని మేఘాల కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న రైతన్నల కళ్లల్లో ఈరోజు కన్నీళ్లే మిగిలాయి. 'రైతన్నల మోకాలు నల్లని మేఘాలై కన్నీళ్లు కురిపిస్తున్న ఓ వరుణ దేవా.. దయ తలచయ్యా' అంటూ అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో ప్రధాన వాణిజ్య పంటగా సాగు చేసిన పత్తి చేలు నీరందక ఎండిపోతున్నాయి. చేతికొచ్చిన పంట కళ్లముందే ఎండి ముఖం చాటేస్తుండటంతో పెట్టుబడులు కూడా దక్కవని రైతులు గుండె లబోదిబోమంటున్నారు. తీవ్రమైన ఎండలు, నీటి ఎద్దడి వల్ల పత్తి మొక్కలు వాడిపోయి, ఆకులు రాలిపోతున్నాయి.

# రాజా బహద్దూర్ వెంకటరామిరెడ్డి సేవలు ఆదర్శనీయం



**విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం**

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 22 :**రాజా బహద్దూర్ వెంకటరామిరెడ్డి జయంతిని పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. రాజా బహద్దూర్ వెంకటరామిరెడ్డి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. పోలీసు అధికారిగా పనిచేస్తూనే సమాజ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. రాజా బహద్దూర్ వెంకటరామిరెడ్డి సేవలు అమోఘమని అన్నారు. ముఖ్యంగా విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి పేద విద్యార్థుల కోసం హాస్టల్ వసతులు, విద్యా అవకాశాలు కల్పించేందుకు కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు, గ్రంథాలయ కమిటీ చైర్మన్ కొప్పుల మదన్ మోహన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, ఫరూక్‌నగర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్, కౌన్సిలర్ పెంటయ్య మురళీమోహన్, రాజు నాయక్, బచ్చలి నరేష్, సయ్యద్ ఖదీర్, ముబారక్ అలీ ఖాన్, మాజీ జడ్పీటీసీ వెంకటరాం రెడ్డి, కొత్తపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శ్రీధర్ రెడ్డి, గిరిజన ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు రాంబల్ నాయక్, పినపాక ప్రభాకర్, దొడ్డి శ్రీనివాస్, అబ్దుల్ రజాక్, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ లట్టుపల్లి మోహన్ రెడ్డి, నేతలు చెంది తిరుపతి రెడ్డి, చెంది మహేందర్ రెడ్డి, పందెం చెన్నారెడ్డి, పాండురంగారెడ్డి, విఘ్నేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సందీప్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, చంద్రపాల్ రెడ్డి, చందు నాయక్, జంగారి రవి, సందీప్ గౌడ్, వినాయక గౌడ్, మాధవులు యాదవ్, కత్తి చంద్రశేఖరప్ప, అన్వర్, ఇబ్రహీం, శ్రీహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## రాజా బహుదూర్ వెంకటరామిరెడ్డికి ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

- **విద్యాభివృద్ధికి రాజా బహదూర్ చేసిన కృషి మరువలేనిది**
- **మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**
- **విద్యా ప్రదాత రాజా బహదూర్ వెంకటరామి రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు**



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 22:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని రాజా బహదూర్ వెంకటరామి రెడ్డి జయంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ సమాజంలో విద్యాభివృద్ధికి, మహిళా విద్యకు విశేష ప్రాధాన్యతనిస్తూ ప్రజల అభ్యున్నతికి రాజా బహదూర్ వెంకటరామి రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల విద్యాభివృద్ధికి ఆయన చూపిన మార్గం ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంలో విద్యా వెలుగులు నింపేందుకు, యువతకు మెరుగైన భవిష్యత్తును అందించేందుకు ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని అంజయ్య యాదవ్ తెలిపారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ లక్ష్మీనరసింహా రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, రాజరామేశ్వర్ రెడ్డి, రాములు, కౌన్సిలర్లు శారద శేఖర్, వాణి పాండురంగారెడ్డి, వసంత శ్రీనివాస్, గోపాల్, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, కానుగు అంతయ్య, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, లంకాల రాఘవేందర్ రెడ్డి, రవి యాదవ్, నందిగామ శ్రీనివాస్, భువనేశ్వర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, జగన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

- **పాలిటెక్నిక్ విద్యలో జీవో నం.97ను రద్దు చేయాలి**
- **మహబూబాబాద్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట పీడీఎస్‌యూ ధర్నా**




**సి కే న్యూస్, మహబూబాబాద్ :** పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పాలిటెక్నిక్ విద్యలో అమలు చేస్తున్న జీవో నం.97ను తక్షణమే రద్దు చేయాలని విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భువనగిరి మధు మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులు తిరుగుబాటు చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలను ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, పాలిటెక్నిక్ విద్యకు సంబంధించిన జీవో నం.97ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజాప్రతినిధులను నిలదీసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్, యోగేశ్వర్, సంజయ్, పార్థసారథి, సందీప్, శ్రేష్ఠ నాయక్, నికిత, లిఖిత, అఖిల, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు జీడీసీలో 'గ్రీన్ రివల్యూషన్'పై అవగాహన




- **2026 గ్రీన్ రివల్యూషన్ కార్యక్రమాల్లో తొలి కళాశాలగా జీడీసీ తొర్రూరు**
- **రాష్ట్రంలోని 143 కళాశాలల్లో ప్రథమ స్థానం.. 'కాన్ఫరెన్స్ ఆఫ్ పీపుల్' తొలి ఆహ్వానం అందజేత**

**సి కే న్యూస్, తొర్రూరు :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల (జీడీసీ)లో శనివారం గ్రీన్ రివల్యూషన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీజేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె. లీలా లక్ష్మారెడ్డి, కె. లక్ష్మారెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సుజాత అధ్యక్షతన, గ్రీన్ రివల్యూషన్ ఎర్త్ లీడర్, బోటనీ విభాగాధిపతి డాక్టర్ డి. పార్వతి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కె. లీలా లక్ష్మారెడ్డి, కె. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. 2026 నవంబర్ 9 నుంచి 20 వరకు నిర్వహించనున్న లి'కాన్ఫరెన్స్ ఆఫ్ పీపుల్ (జశీ-31)'లికు సంబంధించిన తొలి సర్క్యులర్‌ను జీడీసీ తొర్రూరుకు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. 2026 సంవత్సర గ్రీన్ రివల్యూషన్ కార్యక్రమాల్లో భాగంగా తాము సందర్శించిన తొలి కళాశాలగా జీడీసీ తొర్రూరు నిలవడం గర్వకారణమన్నారు. రాష్ట్రంలోని 143 కళాశాలల్లో జీడీసీ తొర్రూరుకు ప్రథమ స్థానం దక్కడం విశేషమని తెలిపారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'కాన్ఫరెన్స్ ఆఫ్ పీపుల్' కార్యక్రమానికి సంబంధించిన తొలి ఆహ్వానాన్ని ఈ కళాశాలకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్‌తో పాటు కళాశాల ఆవరణను పరిశీలించారు. ఆహ్లాదకరమైన పచ్చదన వాతావరణాన్ని అభినందిస్తూ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సుజాత, అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణకు కళాశాలలో చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు.

# శుభకార్యానికి ఆహ్వానం పలికిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ..

**రాజకీయ వైరుధ్యాలకు అతీతంగా ఆత్మీయ పలకరింపు**

**శంకర్--రవీందర్ యాదవ్ భేటీ.. రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ**



**షాద్నగర్ నియోజకవర్గం సి.కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 22:**రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉన్నప్పటికీ వ్యక్తిగత సంబంధాలు, కుటుంబ శుభకార్యాలకు ప్రాధాన్యతనిస్తూ పరస్పరం ఆహ్వానించుకోవడం మంచి సంప్రదాయానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు. తాజాగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బీఆర్ఎస్ యువనేత వై. రవీందర్ యాదవ్ను మర్యాదపూర్వకంగా కలిసి తన మేనకోడలు రాణి--శివకుమార్ వివాహానికి ఆహ్వానించడం నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.

ఈ నెల 27న శంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్‌లో జరగనున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మేనకోడలు రాణి, శివకుమార్ వివాహ వేడుకకు ప్రతిపక్ష నేత మాజీ ఎమ్మెల్యే యాదవ్ స్వగృహానికి తరలివెళ్లి యువనేత రవీందర్ యాదవ్‌ను ఎమ్మెల్యే శంకర్ స్వయంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రిక అందజేశారు.

ఇటీవల కాలంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య రాజకీయ విభేదాలు, విమర్శలు కొనసాగుతున్న నేపథ్యంలో.. ఒకవైపు 'శంకరన్న', మరోవైపు 'రవన్న'గా రాజకీయంగా తమదైన ముద్ర వేసుకున్న నాయకులు కుటుంబ శుభకార్యం సందర్భంగా ఆత్మీయంగా కలుసుకోవడం ప్రత్యేకతను సంతరించుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌పై వీర్లపల్లి శంకర్ విజయం సాధించారు. అనంతరం నియోజకవర్గంలో ఒకవైపు అంజయ్య యాదవ్ ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తుండగా, మరోవైపు ఎమ్మెల్యే శంకర్ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తూ ముందుకు సాగుతున్నారు.

ఇదిలా ఉండగా, శనివారం కేశంపేట మండలంలోని ఏక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ స్వగృహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా వెళ్లడం కూడా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ ఎమ్మెల్యే యాదవ్ కుమారుడు, కేశంపేట మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ ఎమ్మెల్యే శంకర్‌ను ఆత్మీయంగా ఇంట్లోకి ఆహ్వానించి తేనీరు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ రవీందర్ యాదవ్ కుటుంబ సభ్యులను తన మేనకోడలు వివాహానికి ఆహ్వానిస్తూ వివాహ పత్రిక అందజేశారు. రాజకీయంగా భిన్న ధ్రువాలుగా ఉన్న నాయకులు వ్యక్తిగత జీవితాల్లో పరస్పర గౌరవాన్ని పాటిస్తూ శుభకార్యాలకు ఆహ్వానించుకోవడం సానుకూల వాతావరణానికి సంకేతమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

రాజకీయాలు వేరు.. వ్యక్తిగత సంబంధాలు వేరు అనే సందేశాన్ని చాటుతూ నాయకులు పరస్పరం మర్యాదపూర్వకంగా కలుసుకోవడం ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తల్లోనూ సంతోషాన్ని కలిగించింది. రాజకీయ ప్రత్యర్థుల మధ్యనైనా ఇలాంటి ఆత్మీయత, పరస్పర గౌరవం కొనసాగడం ప్రజాస్వామ్య రాజకీయాల్లో ఆరోగ్యకరమైన సంప్రదాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి

# కందనెల్లి తండాలో ప్రతి పనికీ అడ్డంకులు సృష్టిస్తున్నారు

**విలేఖరుల సమావేశంలో కందనెల్లి తండా సర్పంచ్ రాథోడ్ ఆనంద్ నాయక్ ఆవేదన**



**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి, ఆగస్టు 22**: కందనెల్లి తండా గ్రామ ప్రజలకు ఎలాంటి మౌలిక సదుపాయాల ఇబ్బందులు లేకుండా నిరంతరం కృషి చేస్తున్నామని, అయితే కొంతమంది బీఆర్ఎస్ నాయకులు గ్రామ అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తూ తనపై అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని కందనెల్లి తండా గ్రామ సర్పంచ్ రాథోడ్ ఆనంద్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పలు అంశాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ ఆనంద్ నాయక్ మాట్లాడుతూ.. తాను గత డిసెంబర్ 22న సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి దాదాపు ఎనిమిది నెలలుగా గ్రామ ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కొత్తగా బోరు వేయించామని చెప్పారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ మరమ్మతులకు గురికాగా, ఈ నెలలోనే సుమారు రూ. 43 వేల వ్యయంతో రిపేర్ చేయించినట్లు తెలిపారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని అన్నారు.

### కార్యదర్శిపై అధికారులకు ఫిర్యాదు

ఈ నెల 13న పెద్దేముల్ మండల సర్వసభ్య సమావేశంలో కందనెల్లి తండా పంచాయతీ కార్యదర్శి గ్రామంలో సక్రమంగా విధులు నిర్వహించడం లేదనే విషయాన్ని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేసినట్లు ఆనంద్ నాయక్ తెలిపారు. అనంతరం ఈ నెల 14న ఎంపీడీఓ, ఎంపీఓలకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా, అధికారులు పంచాయతీ కార్యదర్శితో పాటు తనను కూడా పిలిచి విచారణ చేపట్టారని చెప్పారు.

ఈ విచారణ సందర్భంగా మూడో వ్యక్తిగా జయరాం తండా పంచాయతీ కార్యదర్శి మల్లేష్ వచ్చి తనతో గొడవకు దిగారని ఆయన ఆరోపించారు.

### అవాస్తవ ఫిర్యాదులతో దుష్ప్రచారం

ఈ నెల 17న ఎంపీడీఓ కార్యాలయంలో డీపీఓ విచారణ నిర్వహించిన సమయంలో గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు, గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనపై పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తులు పారిశుధ్య పనులు, మురుగు కాలువలు, వీధి దీపాలు, తాగునీటి సమస్యలపై ఉద్దేశపూర్వకంగా ఫిర్యాదులు చేశారని సర్పంచ్ ఆరోపించారు. తనపై కొంతమంది వ్యక్తులు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తూ, లేనిపోని అంశాలను క్రోడీకరించి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారని అన్నారు. వారు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవాలు లేవని, గ్రామంలో చేపడుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలకు సేవ చేయడం, కందనెల్లి తండా అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం తన ప్రధాన లక్ష్యమని సర్పంచ్ ఆనంద్ నాయక్ స్పష్టం చేశారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి కోసం ముందుకు సాగుతానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కందనెల్లి తాండ గ్రామ నాయకులు రతన్ సింగ్, భోజ్యా నాయక్, లోక్యా నాయక్, ఎస్. శంకర్, ఆర్. దేవుజీ నాయక్, రాందాస్, కుమార్, వీ. మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనపై మంబాపూర్ ప్రజల గుస్సా

**పైలట్ రోహిత్ రెడ్డినే మళ్లీ కోరుకుంటున్న ప్రజలు**




**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి, ఆగస్టు 22:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మందగించిందని, మంబాపూర్ గ్రామంలో కనీస మౌలిక వసతుల సమస్యలు సైతం పరిష్కారానికి నోచుకోవడం లేదని గ్రామానికి చెందిన పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. తాండూర్ నియోజకవర్గం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన పలువురు సభ్యులు మణికొండలోని మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా గ్రామంలోని రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం తదితర సమస్యలను మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు.

### గ్రామ సమస్యలపై ఆవేదన

మంబాపూర్‌లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్య సమస్యలతో గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్నా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని కోరారు.

### పైలట్‌కు అండగా ఉంటాం

రాబోయే రోజుల్లో పైలట్ రోహిత్ రెడ్డికి అండగా నిలిచి, భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని మంబాపూర్‌కు చెందిన వారు ధీమా వ్యక్తం చేశారు. గతంలో గ్రామ సమస్యల పరిష్కారానికి ఆయన చొరవ చూపారని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే నాయకుడిగా తమకు నమ్మకం ఉందని పేర్కొన్నారు.

### ప్రజల గొంతుకగా పోరాడుతా

ఈ సందర్భంగా పైలట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. మంబాపూర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చాయని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ ముందుంటానని భరోసా ఇచ్చారు. మంబాపూర్‌తో పాటు తాండూర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు తాను అండగా ఉంటానని, తాండూర్ ప్రజల గొంతుకగా ఎప్పటికీ పోరాడుతానని పైలట్ రోహిత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంబాపూర్ గ్రామ ప్రజలు, నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నమండవ--చొప్పకట్లపాలెం రహదారి పనులకు శ్రీకారం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని : చింతకాని మండలం చిన్నమండవ నుంచి బోనకల్ మండలంలోని చొప్పకట్లపాలెం వరకు సుమారు రూ. 6 కోట్లతో నిర్మించనున్న రహదారి పనుల్లో భాగంగా శనివారం జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి.

మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి, ఉప సర్పంచ్ తంగిరాల మాధవి, ఖమ్మం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎక్స్. మడిపల్లి భాస్కర్ తదితరులు జంగిల్ క్లియరెన్స్ పనులను ప్రారంభించారు.

కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరపాటి కిషోర్, బంజర నాగార్జున, నెల్లూరు కోటేశ్వరరావు, ఆలస్యం బసవయ్య, మరీదు రామకృష్ణ, పరసగాని సతీష్, దొక్కుపర్తి గోపాలరావు, శ్యామకూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఈ రహదారి నిర్మాణం పూర్తయితే చింతకాని, బోనకల్ మండలాల ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయి.ద

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

- **సర్పంచ్ కిలారు మనోహర్ బాబు  చింతకానిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని : తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శనివారం చింతకాని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్‌బాబు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మనోహర్ బాబు మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డుల కోసం ప్రజలు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేసి పేదలకు అండగా నిలిచిందని తెలిపారు.

కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోలా ఉమారాణి, వార్డు సభ్యులు కిలారు బాబురావు, పొనుగోటి బాబు, జిపిఓ లక్ష్మీ ప్రసన్న, కోలా నాగేశ్వరరావు బండి రమణ షేక్ జానిమియా, వెంకయ్య, రేషన్ డీలర్ కిలారి గోపి చంద్, నారపోగు రామకృష్ణ గ్రామపంచాయతీ సిబ్బంది,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారులి .

## శ్రీ వెంకట చెన్నకేశవ స్వామి మహోత్సవానికి పైలెట్ రోహిత్ రెడ్డికి ఆహ్వానం

**మణికొండలో మాజీ ఎమ్మెల్యేను కలిసిన గాజీపూర్ గ్రామస్తులు**



**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి , ఆగస్టు 22:** పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామంలో ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ వెంకట చెన్నకేశవ స్వామి, నాగదేవత ప్రతిష్ఠాపన మహోత్సవానికి తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఆహ్వానించారు. ఈ మేరకు శనివారం మణికొండలోని పైలెట్ రోహిత్ రెడ్డి నివాసానికి వెళ్లిన గాజీపూర్ గ్రామస్తులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ప్రతిష్ఠాపన మహోత్సవానికి హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. గ్రామంలో శ్రీ వెంకట చెన్నకేశవ స్వామి, నాగదేవత ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ మహోత్సవంలో భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి ఆహ్వానాన్ని స్వీకరించి, మహోత్సవానికి హాజరయ్యేందుకు సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న గాజీపూర్ గ్రామస్తులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజీపూర్ గ్రామ పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాల కు ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 97 తక్షణమే రద్దు చేయాలి

- **చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి జిల్లా వెంకటేష్ మాదిగ**
- **ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు**



**నల్గొండ జిల్లా సీకే న్యూస్ జిల్లా ప్రతినిధి:** ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ కి వినతిపత్రం అందజేశారు అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలకు సంబంధించి శక్తి ( కార్మిక శాఖ) విభాగంలోకి తీసుకు రావడంతో పాటు స్కిల్స్ యూనివర్సిటీ కి అనుసంధానం చేస్తూ తెచ్చిన జీవో నెంబర్ 97 ను తక్షణమే రద్దు చేయాలని , ఆగష్టు 23 2026 నాడు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ప్రజా గర్జన సభలో దళిత గిరిజన వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంబేడ్కర్ అభయహస్తం కింద ప్రతి దళిత కుటుంబానికి 12 లక్ష ల రూపాయలు తక్షణమే అమలు చేయాలి రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకున్న లక్షలాది నిరుద్యోగులకు వెంటనే ఆదుకోవాలని కాంట్రాక్టుల్లో ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయాలి ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మాల్గ యాదయ్య ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారపాక అంజి మాదిగ , బిసి , ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర యాదవ్ మునుగోడు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇన్చార్జి పూదరి సైదులు సాగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఆదిమళ్ళ సత్య నారాయణ , చనగళ్ళ కోటేష్ యడవెళి శ్రీనువాస్ , రేపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు

## బస్వాపురం ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీటిని వదిలి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలి..

- **సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి .**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 22.** బస్వాపురం ప్రాజెక్టులో ప్రస్తుతం నిల్వ ఉన్న నీటిని వదిలి బునాది గాని చెరువు ద్వారా వలిగొండ మండలం లో ఎండిపోతున్న పంట పొలాలను రక్షించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం,కందడి సత్తిరెడ్డి లు డిమాండ్ చేశారు

శనివారం రోజున మండల పరిధిలోని కేర్చుపల్లి,మొగిలి పాక,తుర్కపల్లి గ్రామాల్లో ఆగస్టు 29,30,31 తేదీల్లో నిర్వహించనున్న సిపిఎం పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్వాపురం ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీరు విడుదల చేయడం ద్వారా భువనగిరి,వలిగొండ మండలాల తో పాటు ఆత్మకూరు,మోత్కూర్,అడ్డగూడూర్ మండలాలకు చెందిన పంట పొలాలకు నీరు అందుతుందని వెంటనే నీటిని విడుదల చేసి బునాదిగాని కాలువ ద్వారా రైతాంగానికి అందించాలని డిమాండ్ చేశారు ఇప్పటికే వర్షాభావ పరిస్థితి ఏర్పడడంతో పాటు వేలాది రూపాయల ఖర్చులతో పంట పొలాలను వేసుకున్న రైతులకు భూగర్భ జలాల కొరతతో నీరందక పంట పొలాలు ఎండిపోతున్నాయని వెంటనే ప్రభుత్వం స్థానిక భువనగిరి ఆలేరు ఎమ్మెల్యేలు స్పందించి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈనెల 29,30,31 తేదీల్లో భువనగిరి నుండి హైదరాబాద్ ఇందిరా పార్క్ వరకు జరుగు పాదయాత్ర, మహాధర్నాలో రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మొగిలి పాక గోపాల్, దయ్యాల మల్లేశం, పలుసం స్వామి,జక్క రాఘవరెడ్డి, కందగట్ల సాయి రెడ్డి, సల్ల ఐలయ్య, తుమ్మల సంజీవరెడ్డి,లోడే మల్లేశం,తుమ్మల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలి

**మంత్రి పొంగులేటి రాజీనామా చేయాలి..**

**ఖమ్మం కలెక్టర్‌కు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోటేశ్వరరావు ఫిర్యాదు**

**సి కె న్యూస్ ప్రతినిది** తెలంగాణలో 22ఏ నిషేధిత భూముల జాబితా వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. భూములను నిషేధిత జాబితాలో చేర్చడం, తొలగించడం వంటి వ్యవహారాల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ అవసరమని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు ఆయన ఫిర్యాదు సమర్పించారు.

22ఏ భూముల వ్యవహారంలో అవకతవకలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోటేశ్వరరావు కోరారు. ప్రజల భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడం, యాజమాన్య హక్కులపై అనిశ్చితి నెలకొనడం వంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

### చేర్పులు.. తొలగింపులపై ఆడిట్ చేయాలి

గత ప్రభుత్వ కాలం నుంచి ఇప్పటివరకు 22ఏ నిషేధిత భూముల జాబితాలో జరిగిన చేర్పులు, తొలగింపులపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలని బీజేపీ డిమాండ్ చేసింది. భూముల రికార్డుల్లో జరిగిన మార్పులను పరిశీలించేందుకు డిజిటల్ రికార్డులు, వ్యవస్థలో నమోదైన మార్పుల వివరాలను సాంకేతికంగా పరిశీలించాలని కోరింది.

భూ రికార్డుల మార్పుల్లో అక్రమాలకు పాల్పడినట్లు తేలితే సంబంధిత అధికారులు, మధ్యవర్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొంది. తప్పుగా 22ఏ జాబితాలో చేర్చిన భూములను గుర్తించి, అర్హులైన భూ యజమానులకు న్యాయం చేయాలని కోరింది.

### ఆరోపణలపై విచారణ జరపాలి

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నుంచి మంత్రి కుటుంబానికి సంబంధించిన సంస్థలకు ఆస్తులు బదిలీ అయ్యాయన్న ఆరోపణలపైనా సమగ్ర విచారణ జరిపించాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ ఆరోపణల్లో వాస్తవాలను అధికారిక దర్యాప్తు ద్వారా తేల్చాలని కోరారు.

22ఏ భూముల వ్యవహారంపై రాష్ట్రస్థాయి విచారణకు బదులుగా స్వతంత్ర సంస్థతో దర్యాప్తు జరిపించాలని, అవసరమైతే కేంద్ర దర్యాప్తు సంస్థ లేదా స్వతంత్ర న్యాయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### బాధితులకు తక్షణ ఉపశమనం

22ఏ జాబితా కారణంగా భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు, భూ యజమానులకు తక్షణ ఉపశమనం కల్పించాలని బీజేపీ నేతలు కోరారు. ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి, హక్కుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ రికార్డుల్లో మార్పులకు సంబంధించిన సమాచారం భద్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విచారణ పూర్తయ్యే వరకు కీలక రికార్డులను పరిరక్షించాలని కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. 22ఏ భూముల వ్యవహారంలో ప్రజలకు పూర్తి పారదర్శకత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నాయకులు నున్న రవికుమార్, ఆర్ వి ఎస్ యాదవ్, మందడపు సుబ్బారావు, శ్రీరామనేనీ మణి, రీగన్ ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పోలీస్ సేవలు అందించాలి: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

- కష్టపడి బాగా పని చేయాలి: ఎస్పీ
- ప్రతి ఒక్కరు సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండాలి.
- వార్షిక తనిఖీలో భాగంగా నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.




**నారాయణపేట జిల్లా ఆగస్టు 22** వార్షిక తనిఖీల్లో భాగంగా నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపిఎస్ శనివారం సమగ్రంగా తనిఖీ చేశారు.

ముందుగా పోలీస్ సిబ్బంది పరేడ్‌ను నిర్వహించి వారి టర్న్‌అవుట్‌ను ఎస్పీ పరిశీలించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో పరిశుభ్రతను పాటించాలని, ప్రహరీ చుట్టూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చే ప్రతి వ్యక్తికి రిసెప్షన్ వద్ద తగిన విధంగా స్పందించి, ఫిర్యాదులను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు ఫిర్యాదుదారులకు రసీదు అందించాలని ఆదేశించారు.

స్టేషన్‌లోని రికార్డుల నిర్వహణ, మాల్ఖానా, ఆయుధాగారం, వివిధ విభాగాల పనితీరు, సిబ్బంది టర్న్‌అవుట్, క్రమశిక్షణ, యూనిఫాం నిర్వహణ తదితర అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి విధి నిర్వహణ, పనితీరు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు.

అనంతరం పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించి, సీసీటీవీ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగిస్తూ నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలని సూచించారు. రానున్న పండుగలను దృష్టిలో ఉంచుకుని, నేరాల నియంత్రణ కొరకు ఎస్ఐ'ం ప్రతి గ్రామంలో పర్యటిస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించి కచ్చితంగా కనీసం 04 కెమెరాల ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపిఎస్ మాట్లాడుతూ... ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన, జవాబుదారీతనంతో కూడిన పోలీస్ సేవలు అందించడం ప్రతి పోలీస్ అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని, ముఖ్యంగా జజుచీూ 2.0, వ-ాఖుఎంప్త్రుఖ, డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ దర్యాప్తు, సోషల్ మీడియా మానిటరింగ్ వంటి అంశాల్లో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులను సకాలంలో పరిష్కరించడంతో పాటు నేరస్తుల కంటే ఒక అడుగు ముందుండేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు.

డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వేగంగా పరిష్కరించేలా సేవలందించాలని ఆదేశించారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపిఎస్ మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో ఐజ=దీ డీఎస్పీ మహేష్, సీఐ శివశంకర్, ఎస్ఐ సతీష్ రెడ్డి, ాదీ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, జజూ ఎస్ఐ విజయ్ భాస్కర్, ఎస్ఐ-2 మన్యం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దామరగిద్ద మండల సర్పంచ్‌ల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- అధ్యక్షులుగా శరణ్ నాయక్,ప్రధాన కార్యదర్శిగా లాలప్ప ఎన్నిక
- గ్రామాల అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తాం - నూతన కార్యవర్గం



**నారాయణ పేట జిల్లా ఆగస్టు 22:**దామరగిద్ద మండల సర్పంచ్‌ల సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని సర్పంచ్‌లు సమావేశమై గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం, గ్రామీణ సమస్యలను సమష్టిగా పరిష్కరించేందుకు కృషి చేయడంపై చర్చించారు.

సర్పంచ్‌లు ఐక్యంగా ఉండి మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. గ్రామ పంచాయతీలకు అవసరమైన నిధులు, అభివృద్ధి పనులు, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు.

దామరగిద్ద మండల సర్పంచ్‌ల సంఘం గౌరవ అధ్యక్షుడిగా అద్దన్ కనికిరెడ్డి, అధ్యక్షుడిగా శరణ్య నాయక్, ప్రధాన కార్యదర్శిగా లాలప్ప దేశాయిపల్లి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఉపాధ్యక్షులుగా అంజి (కందెన్ పల్లి), గోవింద్ (క్యాతన్ పల్లి), మొగులప్ప (లింగారెడ్డిపల్లి) ఎన్నికయ్యారు.సహాయ కార్యదర్శులుగా రాజు (లోకుర్తి), రాములు (పిడ్డెంపల్లి), సరస్వతి (ముస్తాపేట)లను ఎన్నుకున్నారు.

సలహాదారుగా నారాయణ (కన్‌కుర్తి), కోశాధికారిగా రాజు (చాకలోనిపల్లి) ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల సమస్యలను సమష్టిగా ముందుకు తీసుకెళ్లి ప్రజలకు మెరుగైన పాలన, అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.

నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మండల సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని, సర్పంచ్‌ల హక్కులు, గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి మండలంలోని సర్పంచ్‌లు జి.శ్రీనివాస్,పటేల్ శ్రీదర్,రాములు, మిగత గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్, సి పి ఎం మద్దూరు ఏరియా కార్యదర్శి గోపాల్,యూత్ అధ్యక్షులు శ్రీనివాస్, హన్మంతు,ఇతర పార్టీల నాయకులు అరుణ్,శుభాకాంక్షలు తెలిపారు.

# సాయుధ చైతన్య విద్యార్థుల ప్రతిభ ప్రశంసనీయం.

- బెటాలియన్ అభివృద్ధికి కృషి.
- టీజీఎస్పీ బెటాలియన్ ల అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్.




**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాయుధ చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ ప్రశంసనీయమని, పదో బెటాలియన్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు టీజీఎస్పీ బెటాలియన్ ల అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్ తెలిపారు.

శనివారం ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ పోలీస్ బెటాలియన్ సాయుధ చైతన్య పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులతోపాటు అతిథి గృహ భవన ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిగా టీజీఎస్పీ బెటాలియన్ ల అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్ తో పాటు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు హాజరయ్యారు. ముందుగా అతిథులకు పోలీసుల గౌరవ వందనం అనంతరం పాఠశాల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన సరస్వతీదేవి విగ్రహాన్ని అతిథులు ఆవిష్కరించి పూజలు నిర్వహించారు. అనంతరం నూతన తరగతి గదులను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్ మాట్లాడుతూ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం అన్ని వసతులతో, తక్కువ సమయంలోనే నిర్మించడం అభినందనీయమన్నారు. బెటాలియన్ లోని అధికారులు, సిబ్బంది అంకితభావం, కృషితోనే పాఠశాల అభివృద్ధి జరుగుతోందని, భవిష్యత్తులో కూడా ఇదే పని తీరు కనబరచాలని సూచించారు. పాఠశాల విద్యార్థులు డిజిటల్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్రస్థాయి టాపర్స్ గా నిలిచేందుకు అత్యుత్తమ బోధన చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా బెటాలియన్ పాఠశాలను అభివృద్ధి చేయడం, 20 ఏళ్లుగా పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణులు కావడం గర్వకారణం అన్నారు. ప్రస్తుతం ఇక్కడ వెయ్యికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసించడంతోనే ఈ పాఠశాల ప్రత్యేకత అర్థమవుతుందన్నారు. తక్కువ సమయంలోనే అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తిచేసిన సిబ్బందిని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా పాఠశాల మరింత అభివృద్ధి చెంది అత్యుత్తమ ఫలితాలు రావాలని ఆకాంక్షించారు. బెటాలియన్ లో అవసరమైన రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ హామీ ఇచ్చారు.

ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ బెటాలియన్ అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తామని, ఇక్కడి సిబ్బంది శాంతి భద్రతలను కాపాడడంలో తమ వంతుగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది కూడా అత్యవసర సమయంలో తమ సేవలందిస్తూ ప్రజల ఆధారాభిమానాలు చూరగున్నారన్నారు.

అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ చూపిన పలువురు సిబ్బందికి అతిధులు ప్రశంసా పత్రాలు అందజేశారు. అంతకుముందు పాఠశాల అభివృద్ధిపై ప్రదర్శించిన పిపిటిని అతిధులు విద్యార్థులతో కలిసి తిలకించారు.

ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ జయరాజ్, అదనపు కమాండెంట్ లు పార్థసారధి రెడ్డి, వెంకటరమణ, పాణి, డిఇఓ విజయలక్ష్మి, ఎంఈఓ అమీర్ పాష, పాఠశాల ప్రిన్సిపల్ శేషావలి, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా సమగ్ర కార్యాచరణ చేపట్టాలి

- నెలవారీగా పాఠశాలల ఉత్తమ కార్యక్రమాల ప్రదర్శన
- విద్యార్థుల భద్రత, సైబర్ సేఫ్టీ, ఆర్థిక అక్షరాస్యతపై ప్రత్యేక దృష్టి
- పదిలో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం.
- జిల్లా కలెక్టర్ ప్రియాంక.



**నారాయణ పేట జిల్లా ఆగస్టు 22**

పీఎం శ్రీ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారులను, పాఠశాలల ప్రధానోపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు.

ప్రతి పాఠశాల ప్రతి నెల తాము చేపట్టిన ఉత్తమ కార్యక్రమాలు, వాటి ద్వారా సాధించిన ఫలితాలు, విద్యార్థుల్లో వచ్చిన మార్పులు, తదుపరి నెలలో చేపట్టనున్న కార్యక్రమాలతో కూడిన ప్రెజెంటేషన్‌ను సిద్ధం చేసుకోవాలని సూచించారు. నెలవారీ సమీక్ష సమావేశాల్లో ప్రతి పాఠశాల నుంచి ప్రతినిధులు తమ కార్యక్రమాలను ఇతర పాఠశాలలతో పంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లాలోని 19 పీఎం శ్రీ పాఠశాలల హెచ్ ఎం లతో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..**

పాఠశాలల్లో బాలికలకు సేఫ్ టచ్--అన్‌సేఫ్ టచ్పై వచ్చే వారంలోనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. అవసరమైతే సంబంధిత రంగంలో నిపుణులను పాఠశాలలకు ఆహ్వానించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శనాత్మకంగా అవగాహన కల్పించాలన్నారు.

విద్యార్థులను తరగతుల వారీగా సమూహాలుగా విభజించి, వారికి అవసరమైన భద్రతా అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు.

విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే పొదుపు అలవాటును పెంపొందించేందుకు పిగ్గీ బ్యాంక్ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. డబ్బు విలువ, పొదుపు, ఆర్థిక నిర్వహణ వంటి అంశాలపై విద్యార్థులకు ప్రాథమిక అవగాహన కల్పించాలని తెలిపారు.

తదుపరి సమీక్షలో ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఏం బోధించారు, వారు ఎంతవరకు అర్థం చేసుకున్నారు, వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు వచ్చింది, ఇకపై ఏం చేయబోతున్నారు అనే అంశాలను ప్రెజెంటేషన్‌లో చూపించాలని సూచించారు.

**చట్ట విజ్ఞానం, సైబర్ సేఫ్టీపై అవగాహన**

అక్టోబర్--నవంబర్ నెలల్లో చట్ట విజ్ఞానం, సైబర్ సేఫ్టీ, స్వీయ రక్షణ కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సూచించారు.

స్థానిక పోలీస్ శాఖ, సైబర్ వింగ్ అధికారులతో సమన్వయం చేసుకుని విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ భద్రత, సంబంధిత చట్టాలు, బాలల హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.

అవసరమైన చోట స్థానిక ఎస్ఐలు, సైబర్ నిపుణులను పాఠశాలలకు ఆహ్వానించి ప్రత్యక్ష అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**నిధులను సద్వినియోగం చేయాలి**

పీఎం శ్రీ పాఠశాలలకు ప్రభుత్వం విడుదల చేస్తున్న వివిధ గ్రాంట్లను అత్యంత జవాబుదారీతనం, పారదర్శకతతో, విద్యార్థుల ప్రయోజనాలకు అనుగుణంగా సద్వినియోగం చేయాలని సూచించారు.

గ్రీనరీ, పాఠశాలల సుందరీకరణ, క్లబ్బుల ఏర్పాటు, విద్యార్థుల కార్యకలాపాలు, లైబ్రరీ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ తదితర కార్యక్రమాలకు అందుబాటులో ఉన్న నిధులను సక్రమంగా వినియోగించాలన్నారు.

నిధులు ఖర్చు చేయడం మాత్రమే కాకుండా, వాటి ద్వారా పాఠశాలలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టారు, విద్యార్థులకు ఎలాంటి ప్రయోజనం కలిగింది, ఎలాంటి ఫలితాలు సాధించారు అనే విషయాలను ప్రతి నెల నివేదికలో పొందుపరచాలని సూచించారు.

**10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం**

పీఎం శ్రీ పాఠశాలలు ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.

విద్యార్థుల సామర్థ్యాన్ని బేస్‌లైన్ సర్వే ఆధారంగా గుర్తించి, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక రిమీడియల్ తరగతులు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి స్థాయిని గుర్తించి విద్యార్థి వారీగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

విజువల్ లెర్నింగ్, ఎస్ ఎల్ ఎంలు, ప్రయోగాత్మక బోధన వంటి ఆధునిక పద్ధతులను ఉపయోగించి విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యేలా బోధించాలని సూచించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను కూడా గుర్తించి వారి సామర్థ్యాన్ని మరింత పెంచేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు.

**ప్రతి కార్యక్రమానికి డాక్యుమెంటేషన్ తప్పనిసరి**

పాఠశాలల్లో చేపట్టే ప్రతి కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, హాజరు వివరాలు, రిజిస్టర్లు, ఫిర్యాదు పట్టికలు, సమావేశాల వివరాలు, కార్యక్రమ నివేదికలు వంటి డాక్యుమెంటేషన్‌ను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

ప్రతి నెల పాఠశాల స్థాయి నుంచి మండల/జిల్లా స్థాయికి నివేదికలు సమర్పించేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆయా పాఠశాలల్లో అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు విజయవంతమైతే వాటిని ఇతర పాఠశాలలకు కూడా విస్తరించే అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల ప్రతి పాఠశాల తన కార్యక్రమాలను ఒకదానితో ఒకటి పోటీగా కాకుండా ఉత్తమ పద్ధతులను పరస్పరం పంచుకునే విధంగా పనిచేయాలని సూచించారు.

ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసి పీఎం శ్రీ పాఠశాలలు జిల్లాలో ఆదర్శ పాఠశాలలుగా నిలిచేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

**తదుపరి సమావేశానికి కార్యాచరణ నివేదిక**

తదుపరి సమీక్ష సమావేశంలో ఈ నెలలో చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన ఫలితాలు, ఎదురైన సమస్యలు, పెండింగ్ అంశాలు, తదుపరి నెలలో చేపట్టనున్న కార్యక్రమాలపై స్పష్టమైన ప్రెజెంటేషన్ ఇవ్వాలని సూచించారు.

అలాగే అవసరమైన చోట విద్యాశాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల సహకారం తీసుకునేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు.

పీఎం శ్రీ పాఠశాలలు విద్యా ప్రమాణాలతో పాటు విద్యార్థుల భద్రత, నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, ఆర్థిక అవగాహన, సాంకేతిక పరిజ్ఞానం వంటి అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దే ఆదర్శ విద్యాసంస్థలుగా అభివృద్ధి చెందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, ఏ ఎం వో విద్యా సాగర్, గురుకుల పాఠశాలలు/కళాశాలల జిల్లా సమన్వయకర్త నాగ మణిమాల, ఎంఈవో లు, ఆయా పాఠశాలల హెచ్ ఎం లు పాల్గొన్నారు.

# మక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగమైన కన్‌కుర్తి ఆనకట్టను సందర్శించిన మాస్‌లైన్ పార్టీ, అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు

**నారాయణపేట జిల్లా ఆగస్టు 22**

మక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా దామరగిద్ద మండలంలో నిర్మిస్తున్న కన్‌కుర్తి ఆనకట్టను మాస్‌లైన్ పార్టీ, అఖిలభారత ఐక్య రైతు సంఘం నారాయణపేట జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నాయకులు, రైతు ప్రతినిధులు సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భంగా కన్‌కుర్తి ఆనకట్ట నిర్మాణ పనులను పరిశీలించి, పథకం పూర్తయితే ఈ ప్రాంత రైతులకు కలిగే ప్రయోజనాలపై చర్చించారు.

మాస్‌లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ, జిల్లా కార్యదర్శి బి. రాము మాట్లాడుతూ మక్తల్, నారాయణపేట, కొడంగల్ ప్రాంతాల్లో నెలకొన్న సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా ఎత్తిపోతల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

పథకం పనులను వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి రైతులకు నిర్ణీత సమయంలో సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పథకం నిర్మాణం, భూసేకరణ, పరిహారం, పునరావాసం తదితర అంశాల్లో రైతుల ప్రయోజనాలను కాపాడాలని కోరారు.

సాగునీరు అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతంలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగి రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం ఈ పథకాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని వారు అన్నారు.



రైతుల సాగునీటి హక్కు కోసం మాస్‌లైన్ పార్టీ, అఖిలభారత ఐక్య రైతు సంఘం నిరంతరం పోరాడుతాయని నాయకులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ పార్టీ నారాయణపేట, మక్తల్ విభాగ కార్యదర్శులు కాశీనాథ్, సలీం సార్, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భగవంతు, యాదగిరి, పార్టీ జిల్లా నాయకులు జయలక్ష్మి, పెద్దింటి రామకృష్ణ, కొండ నర్సింహులు, చెన్నారెడ్డి, నరసింహ, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు తాయప్ప, చంద్రములు, నారాయణ, రాములు, అంజప్ప, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు పి. మధు, టీ. మహేశ్, సంతోష్, చెన్నకేశవులు, రైతు ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.